

# నవభూమి

## తెలంగాణ అనుబంధం

19 సెప్టెంబర్,2024 గురువారం పేజిలు:8

www.epaper.navabhoomi.in




# ప్రపంచ దేశాలకు ధీటుగా తెలంగాణ

## ❑ పెట్టుబడులకు స్వర్గధామంగా హైదరాబాద్: రేవంత్

**హైదరాబాద్-నవభూమిబ్యూరో** చిన్న, మధ్య తరహా పరిశ్రమలకు ఊతమిచ్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం నూతన ఎంఎస్ఎంఈ పాలసీ-2024ని బుధవారం ప్రారంభించింది. మాదాపూర్ శిల్పకళా వేదికలో కొత్త ఎంస్ఎంఈ పాలసీ-2024ను సీఎం రేవంత్‌రెడ్డి విడుదల చేశారు రేవంత్ సహా డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, ఐటీ శాఖ మంత్రి శ్రీధర్‌బాబు ఇందులో పాల్గొన్నారు. రాష్ట్రంలో వ్యాపారాలు, పెట్టుబడుల విస్తరణకు కొత్త పారిశ్రామిక విధానాన్ని ప్రకటించిన సీఎం అందుకుతగినట్లే పాలసీని రూపొందించారు. ప్రపంచ దేశాలకు ధీటుగా పారిశ్రామిక ప్రగతిని సాధించేందుకు రాష్ట్రంలో పుష్కలంగా అవకాశాలు ఉన్నాయని ఆయన స్పష్టం చేశారు. వ్యాపారవేత్తలు, పెట్టుబడిదారులకు హైదరాబాద్ స్వర్గధామంగా మారిందని.. అందుకు రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన సంస్కరణలే కారణమని అన్నారు. ప్రపంచ దేశాలకు ధీటుగా రాష్ట్రం అభివృద్ధి చెందుతోందని తెలిపారు. "ఎంఎస్ఎంఈలు ప్రధానంగా 6 అడ్డంకులను ఎదుర్కుంటున్నాయి. భూమి, మూలధన లభ్యత, ముడిపదార్థాల అందుబాటు, శ్రామిక శక్తి కొరత, సాంకేతిక సౌకర్యం లేకపోవడం, మార్కెట్‌లతో అనుసంధానం కాలేకపోవడం వంటి అంశాలు రాష్ట్రంలోని ఎంఎస్ఎంఈలు ఎదుర్కొంటున్న సవాళ్లు. ఈ అడ్డంకులను తొలగించడానికి 40 ప్రతిపాదనలు చేశాం"అని రేవంత్ పేర్కొన్నారు.

**20 శాతం ఎంఎస్ఎంఈలకే**

రాష్ట్రంలో రానున్న రోజుల్లో నిర్మించతలపెట్టిన ప్రతి పారిశ్రామిక పార్కులో 20 శాతం ప్లాట్లు ఎంఎస్ఎంఈల కోసం రిజర్వు చేయనున్నట్లు రేవంత్ వివరించారు. వచ్చే 5 ఏళ్లలో ప్రతి జిల్లాలో ఒక పారిశ్రామిక పార్కు ఏర్పాటు చేయబోతున్నామని, అలాగే ఓఆర్ఆర్, ట్రిపులార్ మధ్య 10 పారిశ్రామిక పార్కులను ప్రభుత్వం నిర్మించబోతున్నట్లు చెప్పారు. 10 పార్కులలో 5 ఎంఎస్ఎంఈలు ఉంటాయని.. వీటిలోని ప్రతి ఎంఎస్ఎంఈ పార్కులో 5 శాతం ప్లాట్లు మహిళా పారిశ్రామిక వేత్తలకు 15 శాతం ప్లాట్లు ఎస్సీ, ఎస్టీ పారిశ్రామిక వేత్తలకు రిజర్వ్ చేయనున్నట్లు వివరించారు. అలాగే ఎంఎస్ఎంఈలను సమర్థవంతంగా అమలుపరిచి నిర్వహణ, పర్యవేక్షణ కోసం ఉన్నతస్థాయి స్టీరింగ్ కమిటీ ఏర్పాటు చేయనున్నట్లు చెప్పారు.

**పార్టీలకతీతంగా అభివృద్ధి ఫలాలు.. రాష్ట్ర ప్రయోజనాల విషయంలో తగ్గం: రేవంత్**

కాంగ్రెస్ సర్కార్ పార్టీలకతీతంగా అభివృద్ధి ఫలాలను అందజేస్తోందని సీఎం రేవంత్ పేర్కొన్నారు. చిన్న, మధ్య తరహా పరిశ్రమలకు ఊతమిచ్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం నూతన ఎంఎస్ఎంఈ పాలసీ-2024ని బుధవారం ప్రారంభించింది. మాదాపూర్ శిల్పకళా వేదికలో జరిగిన ఈ కార్యక్రమంలో సీఎం పాల్గొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. "రాష్ట్రంలో ఉద్యోగ ఉపాధి అవకాశాలు మెరుగు పరిచేందుకు MSME లను ప్రోత్సహించాల్సిన అవసరం ఉంది. రాష్ట్ర సంపదను పెంపొందించాలనే ఉద్దేశంతోనే MSME పాలసీ-2024 ను ఆవిష్కరించాం. దేశ ఆర్థికస్థితి దెబ్బతిన్న కాలంలో నాటి ప్రధాని పీవీ నరసింహారావు దూరదృష్టితో ఆలోచించారు. పారిశ్రామిక విధానంలో సరళీకృత విధానాలు తీసుకొచ్చి ఆర్థిక వ్యవస్థను గాడిన పెట్టారు. ప్రపంచంతో పోటీ పడేలా విధి విధానాలు రూపొందించారు. సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమలను ప్రోత్సహించేందుకు మంత్రి శ్రీధర్ బాబు గొప్ప ఆలోచన చేశారు. ఆయనకు నా అభినందనలు. పాలసీ డాక్యుమెంట్ లేకుండా ఏ రాష్ట్రం అభివృద్ధి సాధించదు. అందుకే తాజా పాలసీని ప్రభుత్వం తీసుకొచ్చింది. గత ప్రభుత్వ విధానాలను కొనసాగిస్తూనే... కొత్త పాలసీని ముందుకు తీసుకెళ్తాం. ప్రభుత్వం అనేది నిరంతర ప్రక్రియ.. అభివృద్ధి విషయంలో ఎలాంటి రాజకీయాలు లేవు. కాంగ్రెస్ పార్టీ రాజకీయాలకు అతీతంగా అభివృద్ధి కార్యక్రమాలను కొనసాగిస్తోంది. మంచి పనులు ఎవరు చేసినా వాటిని కొనసాగిస్తాం. రాష్ట్ర ప్రయోజనానికి విఘాతం కలిగించే అంశాలపై చర్యలు తీసుకునే విషయంలో వెనకాడబోం. ప్రస్తుతం చదివిన చదువుకు, పారిశ్రామిక అవసరాలకు మధ్య అంతరం ఏర్పడింది. అందుకే రాష్ట్రంలోని 65 ఐటీఐలను అధునాతన టెక్నాలజీ సెంటర్లుగా మార్చాం. టాటా ఇనిస్టిట్యూట్‌తో కలిసి వాటిని రూ.2 వేల 400 కోట్లతో ఆధునీకరిస్తున్నాం. పూర్తి అధ్యయనం తరువాత యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీని ఏర్పాటు చేసాం. ఇండస్ట్రీ అవసరాలకు అనుగుణంగా నైపుణ్యం అందించేలా యువతకు శిక్షణ ఇవ్వనున్నాం. యూనివర్సిటీ నిర్వహణకు పారిశ్రామిక వేత్తల నుంచి రూ.300 కోట్ల నుంచి రూ.500 కోట్లతో కార్పస్ ఫండ్ ఏర్పాటు చేయబోతున్నాం. వీటిని యూనివర్సిటీ నిర్వహణకు ఖర్చు చేసేలా ప్రభుత్వం విధి విధానాలు ఖరారు చేసింది. ప్రభుత్వం చేస్తున్న ఈ పని రాజకీయ ప్రయోజనాల కోసం కాదు" అని సీఎం పేర్కొన్నారు.

**అగ్రికల్చర్ అనేది మన కల్చర్..**

రైతన్నలు వ్యవసాయాన్ని వదలవద్దని సీఎం రేవంత్ కోరారు. కాంగ్రెస్ వచ్చాక వ్యవసాయాన్ని పండగ చేసి చూపించినట్లు చెప్పారు. "రూ.2 లక్షల రైతు రుణమాఫీ చేసి వ్యవసాయం పండగ అని నిరూపించాం. అయినా వ్యవసాయం ద్వారా వచ్చిన ఆదాయం రైతుల కుటుంబాలకు సరిపోవడంలేదు. తెలంగాణ రైతాంగానికి ఈ వేదికగా విజ్ఞప్తి చేస్తున్నా. వ్యవసాయాన్ని వదలొద్దు.. అగ్రికల్చర్ అనేది మన కల్చర్.. వ్యవసాయం చేసే వాళ్లు వ్యవసాయం చేస్తూనే కుటుంబ సభ్యులను ఉపాధి అవకాశాలవైపు మళ్లించండి. వ్యాపారాల్లో రాణించేలా తీర్చిదిద్దండి. హైదరాబాద్‌లో ఫ్యూచర్ సిటీని అభివృద్ధి చేయబోతున్నాం. ఫ్యూచర్ సిటీలో లైఫ్ సైన్సెస్, గ్రీన్ ఫార్మా ఏర్పాటు చేస్తాం. మూసీ అంటే మురికి కూపం కాదు. మూసీని మ్యాన్ మేడ్ వండర్‌గా తీర్చిదిద్దుతాం. మా ప్రభుత్వం గత ప్రభుత్వంలా గడీల మధ్య లేదు. ప్రజల కోసమే పని చేసే సర్కారిది. ప్రజలకు ఎప్పుడూ తలుపులు తెరిచే ఉంటాయి. అందరి సలహాలు, సూచనలు స్వీకరించడానికి సిద్ధంగా ఉన్నాం. స్వయంసహాయక సంఘాల మహిళలను కోటీశ్వరులను చేసే ప్రయత్నం చేస్తున్నాం. శిల్పారామంలో 3 ఎకరాల స్థలంలో స్వయం సహాయక మహిళల ఉత్పత్తుల మార్కెటింగ్ కోసం సదుపాయం కల్పిస్తున్నాం. అమ్మ ఆదర్శ పాఠశాలల పేరుతో నిర్వహణ మహిళల చేతుల్లోపెట్టాం. మహిళా సంఘాలకే స్కూల్ యూనిఫామ్ కుట్టు పని బాధ్యతలు ఇచ్చాం. యూనిఫామ్ ధరను రూ.25 నుంచి రూ.75 చేసి ఆడబిడ్డలను ఆర్థికంగా ఆదుకుంటున్నాం. బలపడితేనే రాష్ట్రంలో ఉద్యోగ, ఉపాధి అవకాశాలు మెరుగవుతాయి. వాటికి సంపూర్ణంగా సహకరిస్తాం" అని రేవంత్ రెడ్డి తెలిపారు.

# పార్కులు కబ్జా

- ❑ రు.100వంద కోట్ల విలువ చేసే., పది పార్కు స్థలాలను కబ్జా
- ❑ కోర్టును తప్పుదోవ పట్టిస్తూ,నకిలీ ఏవి రామరాజ్ పేరుతో విక్రయాలు
- ❑ ముత్తు అనే వ్యక్తి,శ్రీకాంత్ సాహు అనే వ్యక్తికి అమ్మడంపై దుండిగల్ కమీషనర్‌కు,జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు








**కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 18:( నవభూమి ప్రతినిధి)** మల్లంపేట్ కెవిఆర్ లేఔట్ లో బిఆర్ ఎస్ నాయకుడు నరేష్ మరికొంతమంది కలిసి దాదాపు 100 కోట్ల విలువ చేసే పది పార్క్ స్థలాలు కబ్జా చేసుకుని, కోర్టును తప్పుదోవ పట్టిస్తూ, నకిలీ ఏవి రామరాజు పేరు/ఫోటోతో ముత్తు అనే వ్యక్తితో పార్కు స్థలాలు శ్రీకాంత్ సాహు అనే వ్యక్తికి అమ్మడపై పలుమార్లు దుండిగల్ కమిషనర్ కు, ,కలెక్టర్కు ఫిర్యాదు చేయగా అడిషనల్ కలెక్టర్ అభిషేకాగస్త్య ఉత్తర్వుల ఆధారంగా పార్క్ స్థలాల్లో కూల్చివేతలు చేపట్టగా మధ్యలోనే అడ్డుకున్న ఇద్దరు బిఆర్ఎస్ ప్రజాప్రతినిధుల , అనుమతులు రద్దు చేసి కూల్చివేయాలని అడిషనల్ కలెక్టర్ ఉత్తర్వులు ఇచ్చిన అమలు చేయని దుండిగల్ కమిషనర్ పాత్ర టిఆర్ఎస్ నాయకులకి అనుకూలంగా పనిచేస్తున్నారు అనే దానిపై హైడ్రా కూడా ఫిర్యాదు చేయడం జరిగింది. ఆగస్టు 28 రాత్రి బార్ కాల్పుల ఘటన తర్వాత నిందితుడైన దుండిగల్లో నరేష్ ఆగడాలపై మేడ్చల్ డిసిపి కోటిరెడ్డి గారిని కలిసి పూర్తి ఆధారాలతో ఫిర్యాదు చేయగా, తక్షణమే స్పందించిన డిసిపి మలంపేట కెవిఆర్ లేఔట్ లో పార్కుల కబ్జా, ఫోర్జరీ డాక్యుమెంట్లతో రిజిస్ట్రేషన్లపై దర్యాప్తు జరపమని ఆదేశించగా, ఇదే సమయంలో కెవిఆర్ లేఅవుట్ వేసిన నిజమైన ఏవి రామరాజు ఫిర్యాదు మేరకు దుండిగల్ పోలీసులు వివిధ సెక్షన్ల కింద ఎఫ్ఐ ఆర్ 737/2024) కేసు నమోదు చేసి విచారణ జరుపుతున్నారు. నరేష్ అనే వ్యక్తి గతంలో భారతీయ జనతా పార్టీ కార్యకర్తలు పై దాడులు , పత్రిక విలేకరులపై దాడులు చేయడమే కాకుండా ఓ బిఆర్ఎస్ ప్రజా ప్రతినిధికి కుడి భుజంగా వ్యవహరించి అన్ని చక్కబెట్టిన నరేష్ రిజిస్ట్రేషన్ కు సహకరించిన ఎస్ఆర్వో , దుండిగల్ కమిషనర్ సత్యనారాయణ పాత్ర - వారి గ్యాంగ్ అక్రమ ఆయుధం కలిగి ఉండడం కాకుండా వినియోగించడంలో దొరికి రిమాండ్లో ఉన్న వీరుపై పూర్తిస్థాయి విచారణ జరిపి, వీరి వెనక ఉన్న ప్రజాప్రతినిధుల పాత్రపై కూడా విచారణ జరపాలని అదేవిధంగా నరేష్ కొన్న ఆయుధం ఎవరికోసం తెచ్చారు అనే దానిపై లోతైన విచారణ జరపాలని బిజెపి నిజాంపేట్ కార్పొరేషన్ మాజీ అధ్యక్షులు ఆకుల సతీష్ కోరడం జరిగింది. గతంలో నరేష్ చేసిన ఆగడాలు అక్రమాయుధం విషయంలో జీడిమెట్ల -దుండిగల్ పోలీసు అధికారులు ముఖ్యంగా మేడ్చల్ డిసిపి కోటిరెడ్డి భవిష్యత్తులో నరేష్-వర్గ మళ్లీ నేరాలు చేయకుండా అరికట్టడంలో చూపిస్తున్న శ్రద్ధకు అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అరుణ్, ముఖేష్, కుమార్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు ఈరోజు నుండిగల్ పోలీస్ అధికారులను కలిసి రావడం జరిగింది .ఈరోజు 11.30 కు దుండిగల్ పోలీస్ స్టేషన్ కి ఎల్ ఎన్ బార్ వద్ద అక్రమ ఆయుధంతో దాడి చేసిన ప్రథమ ముద్దాయి నరేష్ కెవిఆర్ లేఔట్ నందు పార్కుల ఆక్రమణ అమ్మకాలపై డీసీపీ కోటిరెడ్డి కి ఫిర్యాదు మేరకు దుండిగల్ పోలీస్ స్టేషన్ లో వాంగ్మూలం ఇవ్వడం జరుగుతుంది. నిందితులపై సరైన విచారణ జరుగుతున్న డిసిపి కోటిరెడ్డి కి ధన్యవాదాలు..దుండిగల్ పోలీసులు ఇప్పటికే మల్లంపేట్ కె.వి.ఆర్ పార్క్ ఆక్రమణలపై కేసు నమోదు చేశారు, మేమిచ్చిన డిసిసి కి ఇచ్చిన ఫిర్యాదు కూడా దానికి జత చేస్తామని చెప్పడం జరిగింది.

# గుంతల మాయమైన అంగన్వాడి ప్రాంగణం

## సామాజిక బాధ్యత తీసుకున్న ముదుగు ప్రవీణ్




**జన్నారం, నవభూమి :-** మండల కేంద్రంలోని గాంధీ నగర్ అంగన్వాడి కేంద్ర ప్రాంగణం గుంతల మాయమై గుంతలు గుంతలు గా మారి వర్షపు నీరు నిలుస్తోంది మండల బీజేవైఎం అధ్యక్షులు ముదుగు ప్రవీణ్ బుధవారం మొరం మట్టి పోయించి గుంతల మయమైన ప్రాంగణాన్ని చదును చేయించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వర్షం నీరు నిలవడంతో చిన్నారులకు కాలనీ వాసులకు ఇబ్బందికరంగా ఉంటుందని సామాజిక బాధ్యతగా తన వంతు కర్తవ్యం నిర్వహించనని అన్నారు.

# ఘనంగా భారత దేశ ప్రధాని జన్మదిన వేడుకలు



**మోమిన్పేట్ ప్రతినిధి-నవభూమి;** మంగళవారం భారత ప్రధాని నరేంద్ర మోడీ 74వ జన్మదినం సందర్భంగా మోరంగపల్లి బిజెపి నాయకుల ఆధ్వర్యంలో మోరంగపల్లి గ్రామంలో దుర్గామాత టెంపుల్ ఆవరణలో కేక్ కటింగ్ చేసి పండ్లు పంపిణీ చేశారు. ప్రధాని మోడీ ఇలాంటి పుట్టినరోజు వేడుకలు మరెన్నో చేసుకోవాలని ఓబీసీ మోక్ష మండల్ వైట్ ప్రెసిడెంట్ మహేందర్ ఆధ్వర్యంలో దుర్గామాత టెంపుల్ వద్ద కేకు కటింగ్ చేసి మోడీ పుట్టినరోజు సంబరాలు చేశారు. ఈ కార్యక్రమంలో మాచగోని నాగరాజు, సిహెచ్ రాజు, బి. మల్లేశం, కావాలి రాములు, ఆ. రాములు, దర్శన్, మాణిక్యం, పట్లోళ్ల మల్లారెడ్డి, పెద్ద గోల లక్ష్మయ్య పాల్గొని విజయవంతం చేశారు

# కెకె5 గనిలో కార్మికుడు మృతి

## సంతాపం తెలియజేసిన హెచ్ఎంఎస్ యూనియన్ నాయకులు



**మందమర్రి సెప్టెంబర్ 18 నవభూమి:** కెకె5 గని మ్యాన్ రైడింగ్ ప్రమాదంలో మరణించిన లక్ష్మణ్ కుటుంబానికి బుధవారం హెచ్ఎంఎస్ యూనియన్ నాయకులు తమ సంతాపాన్ని తెలియజేశారు.బుధవారం స్థానిక హెచ్ఎమ్ఎస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో యూనియన్ ఉపాధ్యక్షులు జె శ్రీనివాస్ మాట్లాడారు. మృతుడికి రావాల్సిన అన్ని ఆక్సిడెంటల్ బెనిఫిట్స్ ఇవ్వాలని మేనేజ్ మెంట్ ను డిమాండ్ చేశారు.గని ప్రమాదంలో మరణించిన లక్ష్మణ్ మ్యాన్ రైడింగ్ ఆక్సిడెంట్ అయినప్పుడు పైకితీసుకరావడానికి కనీసం స్ట్రెచ్చర్ లేదని,అంబులెన్స్ వస్తే అందులో వైద్య సిబ్బందేలేదని మండిపడ్డారు.డిస్పన్సరీకి తీసుకెలితే డాక్టరు లేడని, అంబులెన్స్ దించకుండానే ఏరియా హాస్పిటల్ పంపించడం సింగరేణిలో ఎలాంటి సౌకర్యాలు కార్మికులకు కలిపిస్తున్నారో యువకార్మికులు గమణించాలని అన్నారు.యువ కార్మికులు సింగరేణిలో ప్రశ్నించేతత్వం ఉండాలని అన్నారు.

ఈ కార్యక్రమంలో సెంట్రల్ వైస్ ప్రెసిడెంట్ పార్వతి రాజిరెడ్డి , సెంట్రల్ నాయకులు ఎర్ర శ్రీనివాసరెడ్డి , చొప్పరిరామస్వామి , ముఖేష్ , సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

# మాతృమూర్తి భాగ్యమ్మ మృతదేహానికి నివాళులర్పించిన ప్రభుత్వ విప్

- వృద్ధాప్యంతో మృతి చెందిన టీచర్ భాగ్యమ్మ.
- రాజేందర్ కుటుంబ సభ్యులను ఓదార్చిన ఎమ్మెల్యే రామచంద్రనాయక్




**కురవి సెప్టెంబర్ 17 నవభూమి:** కురవి గ్రామానికి చెందిన ప్రముఖ టీచర్ భాగ్యమ్మ ఇక లేరు వృద్ధాప్యంలో అనారోగ్యంతో మంగళవారం ఆమె మృతి చెందారు. ముందుగా పంతులమ్మ భౌతికకాయానికి పూలమాలవేసి నివాళు లర్పించారు.ఆమె కుమారుడు కురవి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రాజేందర్ నారాయణ కుటుంబ సభ్యులను కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే డాక్టర్ రామచంద్రనాయక్ పరామర్శించారు. ధైర్యంగా ఉండాలని సూచించారు. అయితే రాజేందర్ వారి తల్లిదండ్రులు విద్యాబోధన అందించే టీచర్లు కావడం గమనర్హం. ఎందరో విద్యావంతులను ఆమె తీర్చిదిద్దారనే పేరు ఉంది. ఆమె మృతితో పలువురు సంతాపం వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే రామచంద్రనాయక్ వెంట జిల్లా పార్టీ అధ్యక్షుడు భరత్ భరత్ చందర్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అంబటి వీరభద్రం, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు ఉన్నారు.

# లక్ష్మణ్ మృతిని గని ప్రమాదంగానే గుర్తించాలి-సీఐటీయూ

- ప్రభుత్వ పరంగా సహాయం ప్రకటించాలి




**మందమర్రి సెప్టెంబర్ 18 నవభూమి:** కెకె5 గని లో మృతి చెందిన లక్ష్మణ్ గని ప్రమాదంగానే గుర్తించాలని,ప్రభుత్వ పరంగా సహాయం ప్రకటించాలని గని కార్మికులు సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ (సీఐటీయూ)నాయకులతో ధర్నా నిర్వహించారు.అనంతరం సీఐటీయూ నాయకులు మాట్లాడుతూ మంగళవారం రెండవ బదిలీలో లక్ష్మణ్ అనే కోల్ కట్టర్ కార్మికుడు విధులు ముగించుకుని మైన్ రైడింగ్ పై వస్తున్న సమయంలో మధ్యలో కింద పడిపోవడంతో వెనకనుంచి వచ్చే కార్మికులు అతనికి సహకరించి మీదికి తీసుకొచ్చే ప్రయత్నంలో అతను చనిపోవడం జరిగిందని తెలిపారు.అందుబాటులో స్ట్రక్చర్ కనుక ఉంటే తొందరగా పైకి తీసుకువచ్చే అవకాశాలు ఎక్కువ ఉండేదని ఆ లోపం గని యజమాన్యం గమనించాలని అన్నారు. కార్మికుడు అండర్ గ్రౌండ్ గని పరిధిలోనే చనిపోయినందున ఈ ప్రమాదాన్ని గని ప్రమాదంగా గుర్తించి వారికి వచ్చే టర్మినల్ బెనిఫిట్స్, బ్యాంక్ ద్వారా వచ్చే ప్రమాద బీమాతో పాటు కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని డిమాండ్ చేశారు.అలాగే ప్రభుత్వం తరుపున సాయం ప్రకటించాలని డిమాండ్ చేశారు.లక్ష్మణ్ కుటుంబానికి న్యాయం జరగని యెడల సీఐటీయూ యూనియన్ ఆధ్వర్యంలో అన్ని యూనియన్ కలుపుకొని పోరాటం చేయడానికి సిద్ధంగా ఉన్నామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో మందమర్రి బ్రాంచ్ అధ్యక్షులు ఎస్.వెంకట స్వామి,కార్యదర్శి అల్లి రాజేందర్,కార్మికులు పాల్గొన్నారు.

# మోడల్ స్కూల్‌ను ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

- విద్యార్థులకు మెరుగైన విద్య,నాణ్యమైన భోజనం అందించాలి
- మహాముత్తారం మండలంలో జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ సుడిగాలి పర్యటన



**కాటారం,సెప్టెంబర్ 18 ప్రతినిధి:** విద్యార్థులకు మెరుగై న విద్య నాణ్యమైన భోజనం అందించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు.బుధవారం మహాముత్తారం మండలం లోని మోడల్ పాఠశాలను ఆయన ఆకస్మిక తనిఖీ చేశారు.భోజనం, కూరలను పరిశీలించారు.ఆకు కూర పప్పు,గుడ్డు వడ్డిస్తున్నట్లు తెలిపారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ 6 వ తరగతి నుండి ఇంటర్మీడియట్ వరకు నిర్వహించనున్న ఈ కళాశాలలో 302 మంది నుండి 9 వరకు, 97 మంది ఇంటర్మీడియట్ విద్యార్థులు విద్యానభ్యసిస్తున్నట్లు తెలిపారు.విద్యార్థుల, ఉపాధ్యాయుల హాజరు రిజిస్టర్లు పరిశీలించారు. 272 మంది విద్యార్థులు హాజరయ్యారని ప్రిన్సిపల్ తెలుపగా గైర్హాజరు చాలా మంది ఉన్నారని ఏదేని ఆరోగ్య సమస్యలు ఉన్నాయా అని అడిగి తెలుసు కున్నారు.భూపాలపల్లి నుంచి విద్యార్థులు వస్తుంటారని బస్సు సౌకర్యం లేకపోవడం వల్ల తరచూ గైర్హాజరు అవుతున్నారని, బస్సు సౌకర్యం కల్పించాలని కోరగా చర్యలు తీసుకుంటామని తెలిపారు.మధ్యాహ్న భోజన కార్మికులు వేతనాలు సక్రమంగా ఇవ్వడం లేదని చాలా రోజులు నుండి పెండింగులో ఉన్నాయని తెలుపగా డీఈఓ తో మాట్లాడి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని తెలిపారు.ఈ కార్యక్రమంలో సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్,స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి,ప్రిన్సిపల్ అహ్మద్ షరీఫ్ తదితరులు పాల్గొన్నారు.

# దేశంలో కమ్యూనిస్టులే ప్రత్యామ్నాయం

- పేదరికం నిరుద్యోగం పెరుగుతుంది, అందరికీ విద్యా వైద్యం దక్కడం లేదు
- ప్రజల్లో పెరుగుతున్న అసంతృప్తి, కనీస సౌకర్యాలు అందడం లేదు
- సావిత్రమ్మ స్ఫూర్తితో భూ పోరాటాలు
- సిపిఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం



**మహబూబాబాద్ జిల్లా బ్యూరో నవభూమి–** రోజురోజుకు దేశంలో పేదరికం నిరుద్యోగం పెరుగుతుందని అన్ని వర్గాల ప్రజలకు విద్య వైద్యం దక్కడం లేదని ఉండడానికి ఇల్లు తినడానికి సరైన భోజనం చేయడానికి ఉపాధి దొరకడం లేదని ప్రజలు కనీస సౌకర్యాలకు నోచుకోవడం లేదని అన్ని వర్గాల ప్రజల్లో అసంతృప్తి పెరిగిపోతుందని స్వార్థ ప్రయోజనాలు సంపన్నుల లబ్ధి కోసం పనిచేసే బూర్జువా పార్టీలు ప్రజల ఆశలు ఆకాంక్షలు నెరవేర్చలేవని దేశ రాజకీయాలకు ప్రత్యామ్నాయం కమ్యూనిస్టులేనని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం అన్నారు బుధవారం మహబూబాబాద్ లో సిపిఎం జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్ అధ్యక్షతన నిర్వహించిన సిపిఎం అను బంధ ఐద్వా మహబూబాబాద్ పట్టణ అధ్యక్షురా లు సూర్ణపు సావిత్రమ్మ సంస్మరణ సభలో తమ్మినేని వీరభద్రం మాట్లాడారు దేశంలో ఏ రాజకీయ పార్టీ అధికారంలోకి వచ్చిన కార్పొరేట్ వ్యక్తులకు ఆస్తులు సమకూర్చిన లోనే పనిచేస్తున్నాయని సామాన్య ప్రజల సౌకర్యాలు ప్రయోజనాలు విస్మరిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు దేశంలో నేడు విద్యా వైద్యం ఉద్యోగం వ్యాపారమయం అయ్యాయని సంపన్నులకే తప్ప సామాన్యులకు దక్కని పరిస్థితి నెలకొందని అన్నారు పాలించే రాజకీయ పార్టీలు పచ్చి అవకాశవాదంగా మారుతున్నాయని ఓట్లప్పుడు ప్రజలపై ఉన్న శ్రద్ధ పరిపాలించేటప్పుడు ఉండడం లేదని అన్నారు ప్రజల కనీస అవసరాలు ఒకటైన నిలువ నీడ కోసం కావలసిన భూమి అతి ఖరీదైన వస్తువుగా మారిపోయింది అని అన్నారు ఎస్సీ ఎస్ టి లకు మూడు ఎకరాల భూమి ఇస్తానని డబుల్ బెడ్ రూమ్ కట్టి చేస్తానని అధికార లోకి వచ్చిన మాజీ ముఖ్యమంత్రిని తాను కలిసి చర్చించిన సమయంలో భూమి అనేది దక్కని పరిస్థితిగా నెలకొంది అని ఇచ్చే పరిస్థితి లేదని రేట్లు బాగా పెరిగే అని అన్నాడని తెలిపారు ఉండేవాడికి ఇల్లు దున్నే వాడికి భూమి చేసే వాడికి పని దక్కాలంటే ప్రత్యాన్మయం మార్క్సిజమేనని అన్నారు దేశంలో చదువుకుందాం అంటే విద్యా వనరులు దక్కడం లేదని చదువుకున్న వాళ్లకి సరైన ఉపాధి ఉద్యోగం దొరకడం లేదని పని ఉద్యోగం దొరికిన వారికి సరైన వేతనాలు లేవని అన్నారు నాటి సాయిధ పోరాటం మొదలు నేటి గుడిసెల పోరాటం వరకు ప్రజల చూపు భూమి పైనే భూ పోరాటాల పైన ఉన్నది అని అన్నారు పేదలకు భూములు పంచడం బూర్జ్వ పార్టీల వల్ల కాదని తేలిపోయిందని అన్నారు కేంద్రంలో రాష్ట్రంలో పార్లమెంట్లో అసెంబ్లీలో కమ్యూనిస్టులకు సీట్లు ఓట్లు తగ్గినప్పటికీ ప్రస్తుతం కమ్యూనిస్టు ల అవసరం ప్రజలకు తెలిసి వస్తుంది అన్నారు భవిష్యత్తులో అన్ని రంగాలు అన్ని రాజకీయ పార్టీలు కుప్పకూలే పరిస్థితి ఉందని ప్రజలు ఉవ్వెత్తున పోరాటాల్లోకి వచ్చే పరిస్థితి నెలకొందని అన్నారు నేడు కార్పొరేట్ శక్తుల సరళీకరణ ఆర్థిక విధానాల మూలంగా సామాన్య ప్రజలకు కనీస అవసరాలు నెరవేయడం లేదని అన్నారు అన్ని రకాల వస్తువుల ధరలు పెరిగిపోయాయని పెరిగిన ధరలు కనుగుణంగా వేతనాలు కూలి రేట్లు పెరగడం లేదని అన్నారు ఉపాధి ఉద్యోగ అవకాశాలు రోజురోజుకు కనుమరుగు అవుతున్న అని అన్నారు విద్యా వైద్యం ఉపాధి ఉద్యోగ అవకాశాలు అన్ని వర్గాల ప్రజలకు దక్కాలంటే సమానత్వం రావాలంటే సామాజిక న్యాయం దక్కాలంటే అది కమ్యూనిస్టుకే సాధ్యమన్నారు కరుడుగట్టిన కమ్యూనిస్టు పార్టీ నిరంతరం ప్రజా పోరాటాల్లో ఉండాలని ప్రజల సమస్యల అవసరాలు తెలుసుకుని ఉద్యమాలకు సమాయత్తం చేయాలని అన్నారు భవిష్యత్తులో భూ పోరాటాలు మరింతగా పెరిగే అవకాశం ఉందని ప్రజలు లక్షల్లో భూ పోరాటాలకు వచ్చే అవకాశం ఉందని తేల్చి చెప్పారు మహబూబాబాద్ ప్రాంతంలో భూ పోరాటాలు విస్తృతంగా కొనసాగుతున్నాయని భూ పోరాటాలలో మహిళలను సమీకరించడంలో సావిత్రమ్మ అగ్రస్థానంలో నిలిచారని అన్నారు మహిళలను పోరాటాలకు తీసుకురావడంలో నిరంతరం పనిచేశారు అని అన్నారు పార్టీ కార్యక్రమాలలో చురుకుగా పనిచేస్తూ పార్టీకి పోరాటాలకు వెన్నుదన్నుగా నిలిచారని ఆమె మరణం బాధ కరం అన్నారు మరణం మనిషికి తప్పనప్పటికీ అతి చిన్నతనంలోని తన ఆశయాలు నెరవేరకు ముందే మృతి చెందడం బాధాకరం అన్నారు సావిత్రమ్మ సంస్మరణ సభకు వచ్చిన అశేష జన వాటిని సావిత్రమ్మ గురించి చెబుతుందని అన్నారు ఆమె ఆశ య సాధన కోసం కార్యకర్తలు పోరాటాలు మరింత ఉధృతం చేయాలని పిలుపునిచ్చారు లిసిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు జీ నాగయ్యలి మాట్లాడుతూ సావిత్రమ్మ మరణం సిపిఎం శ్రేణులను దుఃఖసాగరంలో మంచివేసింది అని అన్నారు తీసుకున్న పార్టీ బాధితులను నిక్కచ్చిగా పూర్తి చేయడం కోసం నిరంతరం కృషి చేశారని అన్నారు తనకున్న కుటుంబం పిల్లల బాధ్యతలను కూడా పక్కనపెట్టి పార్టీ కోసం ఎక్కువ సమయం కేటాయించారు పార్టీకి అమ్మలాగ పనిచేశారని ఇంటికి వచ్చిన వారందరికీ అన్నం వడ్డించి ఆదరించారని అన్నారు పార్టీ సభ్యులను కుటుంబ సభ్యులుగా అన్నా చెల్లి అంటూ ఆదరించి అందరి హృదయాల్లో నిలిచిపోయారని అన్నారు పాలకుల విధానాల మూలంగా పేదరికం పెరిగిపోతుందని ప్రజలు తిరగబడే రోజు దగ్గరగా ఉన్నాయని ఆ తిరుగుబాటు పోరాటాలకు కమ్యూనిస్టు కార్యకర్తలు నాయకులుగా ఉండాలని భవిష్యత్తు కమ్యూనిజం ది అని అన్నారు లిసిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు సుంకరి వీరయ్యలి మాట్లాడుతూ సోమయ్య సావిత్రమ్మ ప్రజా పోరాటాలు ఆదర్శంగా నిలిచారని సమానత్వం కోసం సమన్యాయం కోసం సమాజ మార్పు కోసం తీవ్రంగా కృషి చేశారని అన్నారు భూ పోరాటాలలో మహిళలను సమీకరించడంలో గుడిసెలు నిర్మించడంలో సావిత్రమ్మ కృషి మరువలేనిది అని అన్నారు నేటి పాలకులు పార్టీలు సాయుధ పోరాటాన్ని వక్రీకరిస్తున్నారని సాయుధ పోరాటాల మూలంగానే నాడు ప్రజలకు స్వేచ్ఛ స్వాతంత్రాలు వచ్చాయని అన్నారు ఇల్లు లేని ప్రజలు మానుకోట నుంచి ఢిల్లీ వరకు ఉన్నారని గుడిసెల పోరాటాలను ఉతృతం చేయాలని పిలుపునిచ్చారు లిసిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు జి రాములులి మాట్లాడుతూ మహిళా ఉద్యమాలను బలోపేతం చేయడంలో సావిత్రమ్మ నిరంతరం కృషి చేశారని అన్నారు జిల్లాలో సిపిఎంకు ఎంపీ ఎమ్మెల్యేలు జడ్పిటిసిలు ఎంపీపీలు లేనప్పటికీ కార్యకర్తను పట్టుకుని ప్రతి పోరాటాన్ని విజయవంతం చేశారని అన్నారు సిపిఎం కు నాలుగు ఎంపీలు ఒక రాష్ట్రం ఉందని కానీ ప్రజల్లో ప్రతిష్ట మాత్రం చాలా ఎక్కువగా ఉందని అన్నారు సావిత్రమ్మ లాంటి మహిళా మణులు చేసిన పోరాటాల మూలంగానే సిపిఎం కు ప్రతిష్ట పెరుగుతుందని అన్నారు సావిత్రమ్మ సంస్మరణ సభకు వచ్చిన అశేష జనావాహిని ఆ కుటుంబం పోరాటాలకు ప్రతీకగా నిలిచిందని అన్నారు ఎంఎల్ఏ డాక్టర్ భూక్య మురళి నాయక్ మాట్లాడుతూ సోమయ్య సావిత్ర మా కుటుంబం 12 సంవత్సరాలుగా తన కుటుంబానికి అనుబంధం ఆత్మీయత ఉందని అన్నారు రాజకీయాలకతీతంగా అన్ని వర్గాల ప్రజలను పార్టీలను ఆదరించి మానుకోట అభివృద్ధికి మునిసిపాలిటీ ముందుకు పోవడానికి ఆ కుటుంబం నిరంతరం కృషి చేసిందని అన్నారు నాడు మున్సిపల్ చైర్మన్గా తన సతీమణి ఉమా మురళి నాయక్‌లు గెలు పొందడంలో మున్సిపల్ విధులను సక్రమంగా నిర్వహించి మానుకోట అభివృద్ధి చేయడంలో ఆ కుటుంబం వెన్నుదనగా నిలిచిందని అన్నారు ఎమ్మెల్యేగా తాను గెలుపొందడంలో ఆ కుటుంబం చేసిన కృషి మరువలేనని అన్నారు కాంగ్రెస్ పార్టీ ఎంపీపీ గా కిషన్ నాయక్ గెలుపొందిన లో సిపిఎం పార్టీ తమ వంతుగా కృషి చేసిందని అన్నారు టిఆర్ఎస్ ప్రభుత్వంలో తమకు ఎమ్మెల్యే పదవి ఇస్తాననిప్పటికీ అన్నప్పటికీ తాము పార్టీ మారకుండా ప్రజల కోసం పనిచేయడానికి తమకు అండగా సిపిఎం పార్టీ నిలిచిందని అన్నారు లిఎమ్మెల్సీ తక్కెళ్ళపల్లి రవీందర్రావు మాట్లాడుతూ ఓటమి ఎరుగని నేతగా సిపిఎం నాయకులు కౌన్సిలర్ సుర్ణపు సోమయ్య ఐదు సార్లు గెలు పొందడంలో సావిత్రమ్మ అను నిత్యం అండగా నిలిచారని అన్నారు ఆమె మరణానంతరం అంతిమయాత్రలో పాల్గొన్న అశేష జన వాహిని నేడు సంస్మరణ సభకు హాజరైన ప్రజల నీరాజనాలు కుటుంబం ప్రజలకు చేసిన సేవలకు నిదర్శనం అన్నారు టిడిపి నేతగా ఉన్నప్పుడు మానుకోట సర్పంచిగా నెహ్రూను గెలుపొందించడంలో సిపిఎం పార్టీ ముందు నిలిచిందని అన్నారు సిపిఎం పార్టీలో ఉంటూనే అని రాజకీయ పార్టీలను సమన్వయం చేసి చేసి రాజకీయాలను అభివృద్ధి వైపు నడిపించడంలో సోమయ్య చేసిన సేవలు మరువలేనివని అన్నారు లిట్రై కార్ చైర్మన్ తేజవత్ బెల్లయ్య నాయక్‌లి మాట్లాడుతూ సమ సమాజ స్థాపన కోసం అందరికి సమానత్వం కోసం సోమయ్య సావిత్రమ్మ చేసిన సేవలు మరువలేని ఆ కుటుంబంతో తనకు అత్యంత సాన్నిహిత్యం ఉందని అన్నారు ప్రజల కోసం పనిచేసిన సావిత్రమ్మ శాశ్వతంగా ప్రజల హృదయాల్లో నిలిచిపోతుందని అన్నారు సావిత్రమ తాను నమ్మిన సిద్ధాంతం కోసం తన ఆలోచనలు ఆశయ సాధన కోసం నిరంతను స్వేచ్ఛగా జీవించారని అన్నారు లిసిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యురాలు ఆకుల భారతిలి మాట్లాడుతూ మహిళా పోరాటాలలో కలిసిమెలిసి పనిచేసిన తాను సావిత్రమ్మ సంస్మరణ సభకు రావడం బాధాకరమన్నారు మహిళల కోసం పనిచేసే ఆ గొంతుకు ముగిపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు కేంద్రంలో రాష్ట్రంలో మహిళలకు రక్షణ లేకుండా పోయిందని దాడులు పెరిగాయని మహిళలపై అత్యాచారాలు అఘాయిత్యాలు పెరిగిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు కలకత్తాలో మహిళా వైద్యురాలి అత్యాచారం, హత్య ఘటన మహిళలపై అత్యాచారాలకు నిదర్శనం అన్నారు ఆస్పత్రిలో జరుగుతున్న అవయవాల విక్రయాలు సెక్స్ రాకెట్ అవినీతి అక్రమాలను వెలికి తీసి ప్రశ్నించినందునే ఆ వైద్యురాలపై సామూహిక అత్యాచారం చేసి చంపారని ఆవేదన వ్యక్తం కేసు సిబిఐ కి అప్పగించి నెల రోజులు గడిచిన పనికి రాకపోవడం విషాదకరమన్నారు చాకలి ఐలమ్మ మల్లు స్వరాజ్యం సావిత్రమ్మ స్ఫూర్తితో మహిళా హక్కుల సాధన కోసం పోరాటాలు వదృతం చేయాలని పిలుపునిచ్చారు . లిసిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పాలడుగు భాస్కర్‌లి మాట్లాడుతూ మానుకోట ప్రాంతంలో ధ్రువతారగా ప్రజా పోరాటాల్లో నిలిచిన సావిత్రమ్మ మరణం పార్టీకి కార్మిక ఉద్యమాలకు తీరని లోటు అని అన్నారు ఆమె భౌతికంగా మన మధ్య లేకున్నప్పటికీ ఆమె ఆశయ సాధన కోసం పని చేయాలని పిలుపునిచ్చారు దేశంలో బిజెపి పాలనలో ఉండడానికి ఇల్లు చేయడానికి పని దక్కడం లేదన్నారు పనికి పోతే వెళ్లగొడుతున్నారని గుడిసెలు వేసుకుంటే కూల్చి వేస్తున్నారని భోజనం అడిగితే గెంటు వేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు ప్రజా పోరాటాలే సావిత్రమ్మకు నివాళి అర్పించాలని అన్నారు కెవిపిఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టీ స్కైలా బాబులి మాట్లాడుతూ సోమన్న సావిత్రి అక్క కుటుంబంతో తనకు ఆత్మీయ బంధుత్వం ఉందని అన్నారు తల్లిదండ్రులు లేని తనకు వివాహం చేయడంలో ఆ కుటుంబం అండగా నిలిచిందని అన్నారు మహిళల్లో మిలిటెంట్ పోరాటాలు నిర్వహించిన సావిత్రమ మృతి మహిళా పోరాటాలకు తీరని లోటు అని కొనియాడారు. మహబూబాబాద్ మహిళా పోరాటాలలో సావిత్రమ్మ ప్రమీల ఇమామి ప్రమీల భద్రమ్మ నిప్పు కనికలని అన్నారు లిసిపిఎం వరంగల్ జిల్లా కార్యదర్శి సిహెచ్ రంగన్నలి మాట్లాడుతూ ప్రజా పోరాటాలలో సావిత్రమ్మ అగ్రస్థానంలో నిలిచారని ప్రజా పోరాటాలు ఆశయాలు నెరవేరుతుంది అతి చిన్నతనంలోనే ఆమె మరణం పార్టీకి ఉద్యమాలకు తీరని లోటు అని అన్నారు మాజీ ఎమ్మెల్యే బండి పుల్లయ్య మాట్లాడుతూ కమ్యూనిస్టు పోరాటాలలో మహిళలది కీలకపాత్ర అని సావిత్రమ్మ లాంటి నిప్పు కనిక పోరాటాలకు వెన్నుదన్నుగా నిలిచి మహిళల పక్షాన పని చేశారని అన్నారు . న్యూ డెమోక్రసీ నాయకులు మండల వెంకన్న మాట్లాడుతూ ప్రజా పోరాటంలో మహిళా హక్కుల పోరాటాలు అగ్రస్థానంలో నిలిచి సావిత్ర మృతి మహిళా పోరాటాలకు తీరనిలోటు అని అన్నారు ఎవరైనా రక్త కుటుంబ సంబంధాలను బంధుత్వాన్ని పెంచుకుంటారని సావిత్రమ్మ వర్గ బంధుత్వం అని పెంచుకుందని అన్నారు హైదరాబాద్ రాష్ట్ర నాయకురాలు నున్న రాజ్యలక్ష్మి మాట్లాడుతూ మహిళా పోరాటాలలో మహిళలను మమేకం చేయడంలో కలుపుగోలుతనంగా మాట్లాడి మహిళా సమస్యలను విని పరిష్కరించడంలో సావిత్రమ్మ ముందు వరుసలో ఉంటారని అన్నారు మహిళల సభ్యత్వాలను చేయడంలో సావిత్రమ్మది కీలక పాత్ర అని అన్నారు ఆమె మరణం పేడతాడితే మహిళలకు తీరని లోటని అన్నారు లిసిపిఎం జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్‌లి మాట్లాడుతూ సిపిఎం జిల్లా పార్టీకి అనుబంధంగా మహిళా సంఘాన్ని బలోపేతం చేసి పోరాటాలలో మహిళలను నిలవడంలో సావిత్రమ్మ ప్రధాన భూమిక పోషించారని అన్నారు పార్టీ ఏ పిలుపు ఇచ్చిన ఏ పని చెప్పినా ని కచ్చితంగా పూర్తి చేసి అందరికీ ఆదర్శంగా నిలిచారని ఆవేదన వ్యక్తం చేశారు ఆమె మరణం భూ పోరాటాలకు గుడిసెల పోరాటాలకు తీరని లోటని ఆవేదన వ్యక్తం చేశారు. లిసిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మున్సిపల్ సిపిఎం ఫ్లోర్ లీడర్ సూర్ణపు సోమయ్య మాట్లాడుతూలి తన సహ ధర్మాచారిని సావిత్రమ్మ మృతి తన కుటుంబానికి బంధు వర్గానికి తీరనిలోటని కన్నీటి పర్యంతమయ్యారు అనారోగ్యానికి గురైన సావిత్రమ్మకు వైద్యులు సకాలంలో సహాయమందించారని అన్నారు రాజకీయాలకతీతంగా అన్ని వర్గాల ప్రజల శ్రేయోభిలాషి మిగిలారని అన్నారు తాను చిన్నతనంలోనే సిపిఎం పార్టీలో చేరానని తాను చేరిన నాటనుంచి సావిత్రమ్మ తనకు అండదండగా పార్టీలో పని చేరి పార్టీ కోసం నిరంతరం పరితపించారని అన్నారు తన కుమారుడు శ్రావణ్ పార్టీ సభ్యులుగా ఉన్నారని తన కూతుర్లు అల్లుళ్లు పార్టీకి ఎప్పటికప్పుడు సహాయం అందించడానికి వారు ఉన్న ప్రాంతంలో సిద్ధంగా ఉన్నారని అన్నారు సావిత్రమ్మ తుది శ్వాస విడిచే అంతవరకు ఎర్రజెండా వీడ లేదని ఆమె అడుగుజాడల్లోనే తమ కుటుంబం నడుస్తుందని ఆమె ఆశయ సాధన కోసం ముందుంటానని అన్నారు  ఇంకా ఈ కార్యక్రమంలో ఐద్వా జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కందునూరి కవిత గాడి పల్లి ప్రమీల మున్సిపల్ వైస్ ఛైర్మెన్ మారినేని వెంకన్న ఘనపురపు అంజయ్య చుక్కల ఉదయ్ చందర్ సిపిఎం నాయకులు ఆకుల రాజు శెట్టి వెంకన్నగునగంటి రాజన్న, అల్వాల వీరయ్య కంధునూరి శ్రీనివాస్, బానోతు సీతారాం ప్రజాసంఘాల నాయకులు కొండ్ర ఎల్లయ్య పిల్లి సుధాకర్ జిన్నా రెడ్డి వెంకటేశ్వర్లు హరినాయకు చెన్నూరు విజయలక్ష్మి పాల్గొన్నారు.

# రహదారుల నిర్మాణాల కొరకు మంత్రి శ్రీధర్ బాబుకు వినతి

## మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు బొంపెల్లి రాజేందర్



**కాటారం,సెప్టెంబర్ 18 నవభూమి ప్రతినిధి:** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మంథని శాసనసభ నియోజక వర్గ పరిధిలో గల కాటారం మండలం లోని పలు గ్రామాలకు అను సంధాన అంతర్గత రహదారుల నిర్మాణానికై మంథని ఎమ్మెల్యే,రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబుకు కాటారం మండలం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బొంపెల్లి రాజేందర్ వినతి పత్రం అందజేశారు. రాజేందర్ బుధవారం హైదరాబాదు లోని మినిస్టర్స్ క్వార్టర్స్ లో మంత్రి శ్రీధర్ బాబును కలిసి కాటారం మండలంలోని జగ్గయ్యపల్లె నుండి రాంరెడ్డి బావి వరకు మెటల్ రోడ్డు నిర్మించాలని కోరారు.అలాగే జగ్గయ్యపల్లి చిన్న వాగు నుండి మాదారం,జీలపల్లి అడ్డ రోడ్డు వరకు,బట్టికాడి మారయ్య సమాధి నుండి ములుగుపెల్లి ఆర్ అండ్ బి రోడ్డు వరకు రోడ్లను మంజూరు చేయాలని రాజేందర్ మంత్రి శ్రీధర్ బాబుకు వినతి పత్రంలో పేర్కొన్నారు ఈ మేరకు మంత్రి శ్రీధర్ బాబు సానుకూలంగా స్పందించారని రాజేందర్ తెలిపాడు.

# లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో వరద బాధితులకు చేయూత

## నిత్యవసర వస్తువుల పంపిణీ

## డిస్ట్రిక్ట్ గవర్నర్ కుందూరు వెంకట్ రెడ్డి రాక



**మహబూబాబాద్ జిల్లా బ్యూరో నవభూమి:** ఇటీ వల మహబూబాబాద్ జిల్లాలో కురిసిన భారీ వర్షాల కారణంగా తీవ్రంగా నష్టపోయిన వరద బాధితులకు లయన్స్ క్లబ్ ఆఫ్ ఇంటర్నేషనల్ ఆధ్వర్యంలో వివిధ రకాల వస్తువులతో పాటు నిత్యవసరాలు అందించే కార్యక్రమాన్ని బుధవారం పంపిణీ చేశారు. బుధవారం లయన్స్ క్లబ్ రీజియన్ చైర్మెన్ రామసహాయం వెంకట్ రెడ్డి , క్లబ్ అధ్యక్షులు యాళ్ల మురళీధర్ రెడ్డి తెలిపారు. సామాజిక బాధ్యతగా గుర్తించి వరద బాధితులను ఆదుకునేందుకు ఈ సేవా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని చేపట్టారు.. జిల్లాలోని నెల్లికుదురు మండలం రావిరాల గ్రామంలో ఉదయం. 8 గంటలకు సరుకుల పంపిణీ కార్యక్రమాన్ని ముఖ్య అతిథి లయన్స్ క్లబ్ డిస్ట్రిక్ట్ గవర్నర్ కుందూరు వెంకట్ రెడ్డి ప్రారంభించనున్నారని వివరించారు . అలాగే మరిపెడ మండలం బాలిని ధర్మారం, సీతారాం తండా, డోర్నకల్ మండలం మట్టిగడ్డతండా, దుబ్బతండా,మహబూబాబాద్ టౌన్ లో వరద బాధితులకు క్లబ్ సామాగ్రి అందజేయనున్నామని వారు తెలిపారు.

# గ్రామాల్లో పారిశుద్ధ్య పనులు నిరంతరాయంగా కొనసాగాలి

- గ్రామాల అభివృద్ధిలో గ్రామ పంచాయతీ ప్రత్యేక అధికారుల విధులు, బాధ్యతలు ముఖ్యమైనవి
- పారిశుద్ధ్య చర్యలు ముమ్మరంగా చేపట్టాలి
- గ్రామాల్లో ప్రత్యేక అధికారులు నిరంతరం పర్యవేక్షణ కొనసాగాలి
- కాటారం డివిజన్ పంచాయతీ అధికారుల ప్రత్యేక సమావేశం
- భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ




**కాటారం,సెప్టెంబర్ 18 నవభూమి ప్రతినిధి:** గ్రామాల అభివృద్ధి లో గ్రామ పంచాయతి ప్రత్యేక అధికారుల విధులు,బాధ్యత లు చాలా ముఖ్య మైనవని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అన్నారు. బుధవారం కాటారం మండల పరిషత్ కార్యాలయంలో కాటారం డివిజన్ గ్రామ పంచాయతి ప్రత్యేక అధికారులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గ్రామాల్లో పారిశుద్ధ్య కార్యక్రమాలు నిరంతరాయంగా జరిగే విధంగా చర్యలు తీసు కోవాలని ఆదేశించారు. వర్షాకాలం ముగిసినందున పారిశుధ్య కార్యక్రమాలు చాలా ముఖ్యమని మండల ప్రత్యేక అధికారులు గ్రామాల్లో వారంలో రెండు రోజులు తనిఖీలు చేస్తూ పర్యవేక్షణ చేయాలని తెలిపారు. గ్రామ పంచాయతీ సిబ్బంది విధులను పర్యవేక్షణ చేయటం చాలా ముఖ్యమని సూచించారు. ప్రత్యేక అధికారుల పర్యటనలో గుర్తించిన అంశాలను పరిశీలించడానికి చర్యలు చేపట్టాలని తెలిపారు. పాఠశాలలు,సబ్ సెంటర్స్, గురుకులాలు,గ్రామ పంచాయతీ భవనాలు, ప్లాంటేషన్ కంపోస్ట్ షెడ్డు,వైకుంఠ ధామాలు తనిఖీ చేయాలని,తనిఖీ ఫోటోలను గ్రూపులో పోస్ట్ చేయాలని తెలిపారు. మన గ్రామ పంచాయతీ క్లీన్ అండ్ గ్రీన్ గా ఉండాలని అదే మన గోల్ అని తెలిపారు.వ్యాధులు ప్రబలే అవకాశం ఉన్నందున పారిశుధ్య కార్య క్రమాలను ముమ్మరంగా చేపట్టాలని పేర్కొన్నారు.గ్రామ పంచాయతీ ప్రత్యేక అధికారులు పర్యవేక్షణ చేయటం వల్ల గ్రామాలు స్వచ్ఛతను సంతరించుకుని వ్యాధులు దరిచేరని సమాజం ఏర్పడుతుందని అన్నారు.గ్రామాలు స్వచ్ఛతకు జరుగుతున్న స్వచ్ఛతా హి సేవా కార్య క్రమాల్లో పాల్గొనాలని సూచించారు.రహదారులు వెంబటి వ్యర్థాలు తొలగించాలని అక్కడ మొక్కలు నాటి పచ్చదనం పెంపొందించే చర్యలు చేపట్టాలని తెలిపారు.గ్రామ పంచాయతీ అధికారులు పర్యవేక్షణ చేయడం లేదని అపవాదులు రావొద్దని ఆయన పేర్కొన్నారు.ప్రజల సంక్షేమంలో మీరు భాగస్వాములుగా ఉన్నారని, పంచాయతీ రాజ్ చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.మీ అధికారాలను,విధులను వినియోగించు కోవాలని ఆయన తెలిపారు. ఆరు బయట వ్యర్థాలు కాల్చితే చర్యలు తీసుకోవాలని, కాల్చడం వల్ల శ్వాసకోశ వ్యాధులు వస్తాయని తద్వారా పర్యావరణం దెబ్బతింటుందని తెలిపారు.వ్యర్థాలు కాల్చితే నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ ప్రకారం 25 వేల వరకు జరిమానా విధించడానికి అవకాశం ఉందని తెలిపారు.భగీరథ నీటి సరఫరా పర్యవేక్షణ చేయాలన్నారు.మంచి నీటి సమస్య ఏర్పడితే తన దృష్టికి తీసుకు రావాలని సమస్య పరిష్కారానికి చర్యలు చేపడతామని ఆయన పేర్కొన్నారు.వేసవిలో చేపట్టిన చర్యల వల్ల గ్రామాల్లో సమస్యలు రాకుండా చేశామని,భవిష్యత్తులో ఏదైనా సమస్య వస్తే తక్షణం పరిష్కరించే విధంగా చర్యలు చేపట్టాలని తెలిపారు.ఈ యొక్క సమావేశం ముఖ్య విధి గ్రామ పంచాయతీ ప్రత్యేక అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించాలని ఆయన పేర్కొన్నా రు.విధులు అధికారాలు గురించి చట్టం గురించి తెలుసు కోవాలని గ్రామ పంచాయితీలో పర్యటించడం వలన గ్రామాలు స్వచ్ఛతను సంతరించుకుంటాయని పేర్కొన్నారు.ప్రతి వారం లో రెండు లేదా మూడు సార్లు తప్పనిసరిగా ఆకస్మిక తనిఖీలు నిర్వహించాలని ఆదేశించారు.శిక్షణ కార్యక్రమంలో విదులు అధికారాలపై సమగ్రమైన, స్పష్టమైన అవగాహన పెంపొందించు కోవాలని ఆయన పేర్కొన్నారు. గ్రామాల్లో ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గించాలని సూచించారు.వ్యాపార, మాంసాహార వ్యాపారులతో సమావేశాలు నిర్వహించి ప్లాస్టిక్ వినియోగం తగ్గించే విధంగా అవగాహన కల్పించాలని అన్నారు.అమ్మ పేరున మొక్కలు నాటేలా చర్యలు చేపట్టాలన్నారు.వనరుల ద్వారా ఆదాయం సమకూరేలా ప్రణాళికలు తయారు చేయాలని తెలిపారు. అనంతరం గ్రామ పంచాయతి కార్మికులను శాలువాతో సత్కరించి సేవలను అభినందించారు. అనంతరం స్వచ్ఛతా హి సేవా కార్యక్రమం పై ప్రతిజ్ఞ చేపించారు.ఈ సమావేశంలో కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్,స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి,డిపిఓ నారాయణ రావు,మండల ప్రత్యేక అధికారి సంజీవరావు,గ్రామ పంచాయతీ ప్రత్యేక అధికారులు,ఐదు మండలాల అధికారులు పాల్గొన్నారు.

# అధిక వర్షాలకు దెబ్బతిన్న పంటలకు ఎకరాకు 50వేలు పరిహారం

## ఇవ్వాలి.. గ్రామాలో దెబ్బతిన్న కరెంట్ పోల్స్, లైట్స్, రోడ్స్ వెయ్యాలి

**మోమింపేట నవభూమి ప్రతినిధి:** అధిక వర్షాలకు దెబ్బతిన్న పంటలకు ఎకరాకు 50వేలు పరిహారం ఇవ్వాలని, గ్రామాలో దెబ్బతిన్న కరెంట్ పోల్స్, లైట్స్, రోడ్స్ వెయ్యాలి,మంచినీళ్ల సౌకర్యం కల్పించాలిలి. నేడు పాత కోలుకుందా గ్రామంలో సిపిఎం శాఖ మహాసభ రామయ్య అధ్యక్షతన జరిగింది ఈ సమావేశానికి సిపిఎం జిల్లా కార్యదర్శి ఆర్ మహిపాల్ పాల్గొని మాట్లాడుతూ.లిసిపిఎం జాతీయ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి ఈనెల 12న అనారోగ్యంతో మరణించారు.ఆయనకు 5నిమిషాలు నివాళులు అర్పించిన అనంతరం 3వ శాఖ మహాసభ జరిగిందిలి వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరట వారసులుగా,మనం ఏచూరి ఆశయాలు ముందుకు తీస్కపోవాలన్నారు. గ్రామాల్లో మండల పరిధిలోని అనేక గ్రామాల్లో అధిక వర్షాలకు దెబ్బతిన్న పంటలకు ప్రభుత్వం వెంటనే నష్ట పరిహరమూ ఇవ్వాలి. దేబ్బతిన రోడ్డు నిర్మాణం చెయ్యాలి గ్రామాల్లో సీసీరోడ్డు మరీలు విది లైట్స్ ఏర్పాట్లు చెయ్యాలి, కరెంట్ పోల్స్ వేషి లైన్ ఇవ్వకుండా ఉంచారు వెంటనే తొలగించాలి.శ్మశానవాటిక లో లైట్స్ మంచినీల్ల బోర్స్ ఏర్పాట్లు చెయ్యాలి. ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు మంచినీళ్లు టైలెట్స్ అటవస్తులు ఇవ్వాలి. స్కూల్ చుట్టూ కాంపౌండ్ వాల్ నిర్మాణనలు చెయ్యాలి. ఆట ప్లే గ్రౌండ్, ఆట వస్తులు ఇప్పించాలి రైతు ఇవ్వాలి,రైతు రుణమాఫీ అందరికీ ఇబ్బంది లేకుండా చెయ్యాలి. ప్రభుత్వ భూలో సాగులో ఉన్న పేదలకు పట్టలు ఇవ్వాలి. పొలాల వద్ద కరెంటు ట్రాన్స్ పారం సమస్య పరిష్కారం చేయాలి అన్నారు. జిల్లా కార్యవర్గ సభ్యులు %ఎ% సతీష్ లు పాల్గొని మాట్లాడుతూ ఈ ప్రభుత్వం పేదలకు ఇచ్చిన హామీలు వెంటనే అమలు చేయాలి. రైతు రుణమాఫీ ఆధార్ కార్డు రేషన్ కార్డు లింక్ లేకుండా లాన్స్ మఫీ చెయ్యాలి. అధిక వర్షాలకు నష్టపోయిన రైతులకు పంట నష్టపరిహారం ఎకరాకు 50వేల చొప్పున ఇవ్వాలి గ్రామంలో వీధిలైట్లు సిసి రోడ్లు మురికి



కాలువలు వెంటనే బాగు చేయాలి. వర్షాలకు కూలిపోయిన ఇండ్లకు లక్ష రూపాయల చొప్పున పర్యారం ఇవ్వాలి. మండలం భూమిని లేని పేదలకు ప్రభుత్వం భూముల్యూవ్వాలి సాగులో ఉన్న వారికి పట్టాలు ఇవ్వాలని ఈ గ్రామాల మధ్యన ఆర్ అండ్ బి రోడ్లను వెంటనే బాగు చేయాలి ఆ గ్రామాలకు వికారాబాద్ నుండి 3టైమ్స్ ఆర్టీసీ బస్సు సౌకర్యం కల్పించాలి. సిపిఎం పార్టీగా ప్రభుత్వానికి కోరుతా ఉన్నాం.ధరణి సమస్య పరిష్కార%శీ% చెయ్యాలి. చదువుకున్న నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు పరిశ్రమలు ఏర్పాటు చేయాలని, కాంట్రాక్టు ఔట్ సోర్సింగ్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని అన్నారు. నిరంతరం ఎర్రజండ పేదల పక్షాన నిలబడుతుంది అన్నారు. ఈ సిపిఎం శాఖ, మండల, జిల్లా, రాష్ట్ర ఆలిండియా మహాసభలు జరుగుతున్న సందర్భంగా గత కార్యక్రమాలు చర్చించి, భవిష్యత్తు కార్య చరణ రూపొందిస్తున్నమని అన్నారు ఈ కార్యక్రమంలో సిపిఎం శాఖ కార్యదర్శి నరేష్ రామయ్య రాజు అశోక్ కుమార్ రాజు శివ బాబు మాసన్న తదితరులు పాల్గొన్నారు

# చీమల దరి గ్రామంలో లక్ష పదివేలకు పలికిన గణేశుని లడ్డు ధర





**వికారాబాద్ సెప్టెంబర్ 18 నవభూమి జిల్లా ప్రతినిధి-** మోమిన్ పేట మండల పరిధిలోని చీమల దరి గ్రామంలో పెద్దమ్మ గడ్డ సమీపంలో ప్రతిష్టించిన వినాయకుని బంటు నవీన్ ముదిరాజ్ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించి వినాయకుని లడ్డూలు వేలం వేశారు ఈ వేలం పాటలు లక్ష పదివేల రూపాయలకు గ్రామానికి చెందిన మల్లయ్య వేలం పాట లో కొనుగోలు చేశారు 12 రోజులు నవరాత్రులు పూజలు అందుకున్న విగ్నేశ్వరుని మంగళవారం రాత్రి భారీ ఊరేగింపుతో నిమజ్జనం చేశారు ఈ కార్యక్రమంలో వినాయక వివాహ కమిటీ సభ్యులు బంటు నవీన్ కుమార్ ముదిరాజ్ లడ్డూలు కొనుగోలు చేసిన వారికి సన్మానాలు చేసి లడ్డూలను అందజేశారు

# ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని ప్రభుత్వం నెరవేరుస్తుంది, ఎమ్మెల్యే వేడ్మా బొజ్జు

**జన్నారం, నవభూమి:-** జన్నారం మండలంలోని కామానపల్లి, మొర్రిగూడెం,మన్నెగూడెం,కిష్టాపూర్ , మందపల్లి, శ్రీలంక,పొన్కల్ కాలనీ, తదితర గ్రామాల్లో డి.ఎం.ఎఫ్.టి నిధులు రూ.2కోట్ల 16 లక్షల వ్యయంతో నిర్మించనున్న మురికికాలువలు,సీసీ రోడ్స్ ప్రహరీ గోడ నిర్మాణ పనులకు బుధవారం నియోజకవర్గ ఎమ్మెల్యే వెడ్మా బొజ్జు కొబ్బరికాయ కొట్టి భూమిపూజలు చేశారు. జన్నారంలో ఉర్దూ మీడియం భవన నిర్మాణానికి ఆయన శంకుస్థాపన చేశారు. మండలంలోని కిష్టాపూర్ సమీపాన రూ.4 కోట్ల 50 లక్షలతో నిర్మిస్తున్న ఏటీసీ(ఐటిఐ) భవన నిర్మాణ పనులను ఆయన పరిశీలించారు.కమన్ పల్లి గ్రామంలో నిర్మించనున్న పల్లె దవాఖాన కోసం స్థలాన్ని ఆయన చూశారు. ఎంపీడీవో కార్యాలయం ఆవరణలో కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ 45చెక్కులను ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వంతోనే పల్లెల్లోని రహదారుల అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. సబ్బండ వర్గాల అభివృద్ధికి ప్రభుత్వం పాటుపడుతుందని ఆయన చెప్పారు. ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని రాష్ట్ర ప్రభుత్వం నేరవేరుస్తుందని, అర్హులైన ప్రతి రైతుకు రూ.2లక్షల లోపు రుణమాఫీ చేసి తీరుతామని ఆయన తెలిపారుల దశలు రీ మాల్లో లకొన్న సమస్యలను పరిష్కరిస్తామని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రాగూర్ శశికళ, తహసీల్దార్ రాజ మనోహర్ రెడ్డి, పంచాయతీరాజ్ ఏఈఈ, పార్టీ మండల శాఖ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ముజఫర్, మాణిక్యం, సీనియర్ నేతలు మిక్కిలినేని రాజశేఖర్, జి.మోహన్ రెడ్డి, సయ్యద్ ఇసాక్, మచ్చ శంకరయ్య, డి.కరుణాకర్, లక్ష్మీనారాయణ, ఎం.డి రియాజ్, ఫసిహుల్ల, ముత్యంరాజన్న, ముత్యం సతీష్, తదితరులు పాల్గొన్నారు.

# ఎవరికీ ఏ ఆపద వచ్చినా 'లయన్స్ క్లబ్ ' ఆదుకుంటుంది

## ■ లయన్స్ క్లబ్ డిస్ట్రిక్ట్ గవర్నర్ కుందూరు వెంకట్ రెడ్డి




**మహబూబాబాద్ జిల్లా బ్యూరో నవభూమి-** లయన్స్ ఇంటర్నేషనల్ క్లబ్ ఆధ్వర్యంలో వరద బాధితులకు నిత్యవసరాలు పంపిణీ చేశారు. ప్రపంచ వ్యాప్తంగా ఎవరికీ ఎలాంటి ఆపద ఎదురైనా లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఆదుకునే కార్యక్రమాలను సామాజిక బాధ్యతగా భుజాన వేసుకుని చేస్తుందని లయన్స్ క్లబ్ డిస్ట్రిక్ట్ గవర్నర్ కుందూరు వెంకట్ రెడ్డి తెలిపారు. మహబూబాబాద్ జిల్లాలో ఇటీవల కురిసిన భారీ వర్షాల వల్ల చెరువులు, కుంటలు తెగడంతోపాటు వాగులు పొంగిప్రవహించిన వరదల వల్ల తీవ్రంగా నష్టపోయిన వరద బాధితులకు వివిధ రకాల నిత్యవసర వస్తువులను పంపిణీ చేసే కార్యక్రమాన్ని బుధవారం చేపట్టారు. ఈ సందర్భంగా జిల్లా పరిధిలోని రావిరాల, బాలిని ధర్మారం, దుబ్బ తండా, మోదుగు తండా, మహబూబాబాద్ పట్టణంలోని హౌజింగ్ బోర్డు కాలనీలో వరద బాధితులు సుమారు ఐదు వందలమందికి వంట సామాగ్రితో పాటు నిత్యవసర సరుకులు పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారు. క్లబ్ అద్యక్షులు యాళ్ల మురళీధర్ రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ పంపిణీ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా హాజరైన క్లబ్ డిస్ట్రిక్ట్ గవర్నర్ కుందూరు వెంకట్ రెడ్డి మాట్లాడుతూ కనివిని ఎరుగనిరీతిలో మహబూబాబాద్ జిల్లాలో భారీ వర్షాలు కురియడం వల్ల వందల కుటుంబాల్లో తీరని నష్టం వాటిల్లిందని ఆవేదన వ్యక్తం చేశారు. నష్టం వాటిల్లిన వారికీ పూర్తి స్థాయిలో కాకపోయినా తమ క్లబ్ ఆధ్వర్యంలో ఉడుతా భక్తిగా సాయం చేయాలని ముందుకు వచ్చామన్నారు. ప్రపంచ వ్యాప్తంగా లయన్స్ క్లబ్ అనేక సేవా కార్యక్రమాలను ప్రజల అవసరార్థం చేపడుతూ వస్తుందన్నారు. వివిధ సేవా కార్యక్రమాల ద్వారా పేద ప్రజలకు బాసటగా నిలుస్తూ క్లబ్ సభ్యులు నిస్వార్థంగా సమాజ సేవలందిస్తున్నారని పేర్కొన్నారు. ఇక్కడ జరిగిన నష్టాన్ని ఇంటర్నేషనల్ క్లబ్ కు నివేదించడం వల్ల సుమారు రూ.10 లక్షల విలువైన పది రకాల వివిధ వస్తువులతో పాటు నిత్యవసర సరుకులను ఐదొందల మంది వరద బాధితులకు అందించే బృహత్తర కార్యాన్ని ఈరోజు నిర్వహించామని వివరించారు. ఇందుకోసం మానుకోట లయన్స్ క్లబ్ నిర్వాహకులు గత ఐదారు రోజులుగా విశేషంగా స్పందించి వస్తువులను సమకూర్చారని వారి సేవలను కొనియాడారు. సరుకుల పంపిణీ విషయంలో ఎక్కడా చిన్న వివాదం రాకుండా ప్రభుత్వ అధికారుల సహకారంతో విజయవంతంగా నిర్వహించడం అభినందనీయమన్నారు. క్లబ్ ద్వారా ప్రజలకు సేవ చేసే భాగ్యాన్ని కల్పించిన మీకు రాబోవు రోజుల్లో కూడా మరిన్ని సేవా కార్యక్రమాలను రెట్టించిన ఉత్సాహంతో నిర్వహిస్తామని వెంకట్ రెడ్డి ప్రకటించారు.

## చింతల్ పేట గ్రామంలో హనుమాన్ మందిరంలో ప్రతిష్టించిన

# వినాయకునికి భారీ ఊరేగింపుతో నిమజ్జనం

**వికారాబాద్ సెప్టెంబర్ 18 నవభూమి జిల్లా ప్రతినిధి-** వికారాబాద్ నియోజకవర్గంలోని నవాబుపేట మండలం చించల్ పేట గ్రామంలో హనుమాన్ మందిరంలో ప్రత్యక్షించిన భారీ వినాయకునికి బుధవారం నిమజ్జన కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా మహిళలు కోలాటాలతో యువకులు డీజే డ్యాన్సులతో భారీ ఊరేగింపు నిర్వహించారు అనంతరం అనగాన కార్యక్రమం లడ్డు వేలం పాటలు నిర్వహించారు లడ్డు వేలం పాటలో కావలి యాదయ్య 51 వేల రూపాయలకు సొంతం చేసుకున్నాడు రెండవ లడ్డును గ్రామానికి చెందిన వీరారెడ్డి 40,500 కొనుగోలు చేశారు గణేశునికి కప్పిన శాలువాలు 6,600 ప్రభాకర్ రెడ్డి సొంతం చేసుకున్నాడు పూజకు ఉపయోగించిన రాఖీపళ్లెం రాగి చెంబు 6000 రూపాయలకు కృష్ణారెడ్డి కొనుగోలు చేశారు హనుమాన్ మందిరం గణేష్ ఉత్సవాలు సమితి సభ్యులు వారిని షాలువలతో సత్కరించి ఘనంగా సన్మానించారు అనంతరం ఊరేగింపుగా తీసుకెళ్లి సమీపంలోని మూసీ నదిలో నిమజ్జనం చేశారు









## మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలి



**చొప్పదండి,సెప్టెంబర్ 18 (నవభూమి):** చొప్పదండి మండలం రుక్మాపూర్ మోడల్ స్కూల్లో బుధవారం సీఐ ప్రకాష్ గౌడ్ డ్రగ్ అవేర్నెస్ ప్రోగ్రాం నిర్వహించారు. విద్యార్థులు మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని అన్నారు. దురలవాట్లకు బానిసలు అయితే విలువైన జీవితం నాశనం అవుతుందని తెలిపారు. డ్రగ్స్ వల్ల కలిగే దుష్పరిణామాలపై కౌన్సిలింగ్ ఇచ్చారు. కార్యక్రమంలో ఎస్సై జి అనూష, ప్రిన్సిపల్ సుధాకర్, విద్యార్థులు పాల్గొన్నారు.

## వీపనగండ్ల మండలానికి నూతన ఎంఈఓగా బాధ్యతలు చేపట్టిన శ్రీనివాస్ గౌడ్



**వీపనగండ్ల సెప్టెంబర్ 19 నవభూమి–** వీపనగండ్ల మండలం నూతన ఎంఈఓ గా బాధితుల స్వీకరించిన శ్రీనివాస్ గౌడ్, ఈ సందర్భంగా నూతన ఎంఈఓ శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ,,, మండల పరిధిలో ఆయా గ్రామాల్లో విద్యాపరంగా విద్యార్థి విద్యార్థిని కి విద్యా బోధన చక్కగా అందే విధంగా మధ్యాహ్న భోజన వసతులు మెనూ ప్రకారం ఉండే విధంగా అలాగే ఉపాధ్యాయులను క్రమశిక్షణతో విద్యార్థులకు విద్య అందించే విధంగా కృషి చేస్తానని ఈ సందర్భంగా ఆయన అన్నారు.

## సర్వీస్ పర్సనల్‌ల నియామకానికి నిధులు,నిబంధనలు విడుదల చేయాలి



**చొప్పదండి, సెప్టెంబర్ 18 (నవభూమి):** ప్రభుత్వ పాఠశాలల్లో సర్వీస్ పర్సన్ల నియామకానికి సంబంధించిన నిబంధనలు, నిధులు వెంటనే విడుదల చేయాలని ఎస్టీయూ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు పిఆర్ శ్రీనివాస్, కట్టా రవీంద్రాచారి ప్రభుత్వాన్ని కోరారు. బుధవారం రాష్ట్ర ఉపాధ్యక్షులు పిన్నింటి తిరుపతి రావు తో కలిసి చొప్పదండి మండలంలో రుక్మాపూర్ కాట్నపల్లి గుంలాపూర్, రాగంపేట, ఆర్నకొండ, చొప్పదండి, భూపాలపట్నం, వెదురుగట్ట, చాకుంట పాఠశాలల్లో ఎస్టీయూ సంఘ సభ్యత్వ కార్యక్రమాన్ని నిర్వహించారు.అనంతరం మాట్లాడుతూ సర్వీస్ పర్సన్ల నియామకం వేగవంతం చేయాలని, పెండింగ్ డిఎ లు మంజూరు చేయాలని,పిఆర్సి నివేదికను బహిరంగపరిచి మెరుగైన పిఆర్సి అమలు చేయాలని డిమాండ్ చేశారు. బదిలీ అయి రిలీవ్ కాని టీచర్లను వెంటనే రిలీవ్ చేయాలని,317 బాధితులకు న్యాయం చేయాలని కోరారు. కార్యక్రమంలో ఎస్టియు బాధ్యులు అన్వర్ పాషా లక్ష్మణాచారి పాల్గొన్నారు.

# పరిసరాల పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యత

- **స్వచ్ఛత హీ సేవలో ప్రతి ఒక్కరూ పాల్గొనాలి**
- **జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**

**కాటారం,సెప్టెంబర్ 18 నవభూమి ప్రతినిధి:** గ్రామాల స్వచ్ఛత లో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ పిలుపు నిచ్చారు.బుధవారం కాటారం మండల కేంద్రం లోని ట్రైబల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ పాఠశాలలో గ్రామీణ అభివృద్ధి శాఖ ఆధ్వర్యం లో నిర్వహించిన స్వచ్ఛత హీ సేవా కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు.ఈ సందర్భంగా విద్యార్థులతో కలిసి మొక్కలు నాటి పరిసరాల పరిశుభ్రత ప్రతి ఒక్కరు బాధ్యత అని పేర్కొన్నారు.గ్రామాలు స్వచ్ఛత సాధించుటకు అక్టోబర్ నెల 2 వ తేదీ వరకు స్వచ్ఛత హీ సేవా కార్యక్రమాలు జరుగనున్నాయని ఇట్టి కార్యక్రమాల్లో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని కలెక్టర్ రాహుల్ శర్మ పిలుపునిచ్చారు.ప్రతి రోజు ఒక కార్యక్రమం ఉంటుందని, అట్టి కార్యక్రమాలను పకడ్బందీగా నిర్వహించాలని పేర్కొన్నారు.అంతకు ముందు కాటారం సబ్ కలెక్టర్ కార్యాలయాన్ని పరిశీలించారు.సబ్ కలెక్టర్ ఛాంబర్,రికార్డు రూము, సిబ్బంది గదులను పరిశీలించారు.కార్యాలయం నిర్వహణ పరిసరాలు బాగున్నాయని అభినందించారు.ఈ కార్యక్రమాల్లో కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి,డిపిఓ నారాయణరావు,మండల ప్రత్యేక అధికారి సంజీవరావు,మండల పంచాయతీ అధికారి వీరస్వామి,కాటారం ఎంపిడిఓ అడ్డూరి బాబు, తహసీల్దార్ నాగరాజు,గ్రామ పంచాయతీ కార్యదర్శి శకీర్ ఖాన్, ఉపాధ్యాయులు,విద్యార్థులు,తదితరులు పాల్గొన్నారు.









# జర్నలిస్టుల సమస్యలను మీడియా అకాడమీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి , టిడబ్ల్యూజే ఐజేయు రాష్ట్ర అధ్యక్షుడు విరాట్ హాలీ దృష్టికి తీసుకెళ్తా

- **టీడబ్ల్యూజేఐజేయు రాష్ట్ర హెల్త్ కమిటీ మెంబర్ రామ్‌రెడ్డి**

**కొల్లాపూర్ సెప్టెంబర్ 18 నవభూమి–** కొల్లాపూర్ నియోజక పరిధిలోని కొల్లాపూర్, పెంట్లవెల్లి, చిన్నంబావి, వీపనగండ్ల మండల కేంద్రాల్లో బుధవారం ఆయా మండలాల విలేకరులు నిర్వహించిన విలేకరుల సమావేశానికి టి డబ్ల్యూ జే ఐ జే యు రాష్ట్ర హెల్త్ కమిటీ మెంబర్ బి రామ్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా చిన్నంబాయి మండల కేంద్రంలో ఉన్న పత్రిక సోదరులు కొల్లాపూర్ నియోజక వర్గం లోని ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్టుల ప్రధాన సమస్యలను ఆయన దృష్టికి ఒక్కొక్కటిగా తీసుకెళ్లారు. ఈ సందర్భంగా పత్రికా సోదరులు మాట్లాడుతూ, జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలను ఒక్కొక్కటిగా చర్చించుకుని రాష్ట్ర మీడియా అకాడమీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డికి సమస్యలతో కూడిన ఒక తీర్మానం కాపీని రాసి రాష్ట్ర హెల్త్ కమిటీ మెంబర్ రామ్ రెడ్డికి అందజేశారు. దానికి ఆయన సానుకూలంగా స్పందించి టి డబ్ల్యూ జే ఐ జే యు సంఘం ద్వారా, సంఘం రాష్ట్ర అధ్యక్షుడు విరాట్ హాలీ దృష్టికి జర్నలిస్టుల సమస్యలను తీసుకెళ్తానని ఆయన హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా రామ్ రెడ్డి మాట్లాడుతూ,,, త్వరలోనే



హైదరాబాదులో జర్నలిస్టుల సమస్యలపై నిర్వహిస్తున్న మీటింగ్ కు అందరు హాజరు కావాలని ఆ మీటింగ్కు ముఖ్యఅతిథిగా సీఎం రేవంత్ రెడ్డి , మీడియా అకాడమీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, టి డబ్ల్యూ జే ఐజేయు రాష్ట్ర అధ్యక్షుడు విరాట్ అలీలు హాజరవుతారని, అక్రిడేషన్ కలిగిన ప్రతి ఒక్క జర్నలిస్టు మీటింగ్ కు హాజరుకావాలని ఆయన పత్రికా సోదరులను కోరారు. ఈ కార్యక్రమంలో చిన్నంబావి ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు శీను, వెంకటేష్, తిరుపతి, చెన్నయ్య, విష్ణు, టి కురుమయ్య, కురుమూర్తి, కొల్లాపూర్ నియోజక వర్గ వివిధ మండలాల పత్రికా రిపోర్టర్స్ పాల్గొన్నారు.

# వరద బాధితులకు అండగా గంగరబోయిన రఘు

**కురవి సెప్టెంబర్ 18 నవభూమి:** ఇటీవల కాలంలో కురిసిన భారీ నుండి అతిభారీ వర్షాల వలన మహబూబాబాద్ జిల్లా నెల్లికుదురు గ్రామం రావిరాల లో నివసించే ప్రజలు వరద ఉధృతికి సర్వం కోల్పోయారు విషయం తెలుసుకున్న కురవి కి చెందిన యువకుడు ఇన్నాగ్రాం రఘు తనవంతుగా వారికి ఏదో ఒకటి చెయ్యాలని వారి పరిస్థితిని గమనించి వారికి జరిగిన మొత్తం నష్టాన్ని తీర్చలేకపోయిన కూడా తన ఫాలోవర్ ఇరాక్ ఆర్మీ బేస్ లో వృత్తిరీత్యా ఉద్యోగ్యం చేసుకుంటున్న మను-నవీన దంపతుల పుత్రిక మహన్వి జన్మదిన శుభసందర్భంగా రఘు నీ చారావాణీ ద్వారా సంప్రదించి వారికి ఇప్పుడు అత్యవసరంగా ఏమికావాలో తెలుసుకొని పది కుటుంబాలకు ఒక్కొరకి చొప్పున వంట పాత్రలు మరియు ప్లేట్,గ్లాసులు,దుప్పట్లు పంపిణీ చెయ్యడం జరిగింది గ్రామ ప్రజలు రఘుకి ధన్యవాదాలు తెలిపారు ఈ కార్యక్రమంలో చింతమల్ల యాకన్న,గూడూరు సంతోష్, బండారి కార్తీక్,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



## భీమారం మండల కేంద్రంలో బిజెపి సభ్యత్వం నమోదు





**మంచిర్యాల జిల్లా భీమారం ప్రతినిధి సెప్టెంబర్ 18( నవభూమి ):** భీమారం మండల కేంద్రంలోప్రతి బూత్ నుండి 200 సభ్యత్వం లక్ష్యాంగా ఈ రోజు భీమారం మండల కేంద్రం లో భారతీయ జనతా పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం మండల అధ్యక్షులు బోర్లాకుంటశంకర్ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సభ్యత్వ జిల్లా కన్వీనర్ ఎనగందుల కృష్ణమూర్తి చెన్నూర్ అసెంబ్లీ కన్వీనర్ అక్కల రమేశ్ పాల్గొన్నారు. సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ఉద్దేశించి జిల్లా కన్వీనర్ కృష్ణమూర్తి మాట్లాడుతూ 2028 ఎన్నికలే లక్ష్యంగా గ్రామ స్థాయినుంచి పార్టీ బలోపేతం చేయాలని గత ఎంపీ ఎన్నికల్లో భీమారం మండలం రెండో స్థానంలో నిలిచిందన్నారు ఇదే స్ఫూర్తితో పనిచేసి వచ్చే ఎన్నికల్లో భీమారం మండలం అగ్రస్థానంలో ఉంచడంతో పాటు చెన్నూర్ అసెంబ్లీ కైవసం చేసుకోవాలని ఆదిశగా పార్టీని ఇప్పటినుంచే మరింత ప్రజల్లోకి తీసుకెళ్లాలని అదేవిదంగా రాబోయే స్తానిక సంస్థల ఎన్నికల్లో మండలంలో బీజేపీ పార్టీ నుంచి ఎక్కువమంది సర్పంచులు ,ఎంపీ టీ సి, లను, గెలిపించు కోవడంతో పాటు జెడ్ పి టి సి లను కూడ బీజేపి అభ్యర్ధిని గెలిపించుకోవాలని ప్రతిఒక్కరు గెలుపే లక్ష్యంగా ప్రతి బూత్ నుంచి 200, మందిని సభ్యత్వం నమోదు చేయించాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శులు మాడెం శ్రీనివాస్, వేల్పుల రాజేష్ యాదవ్ మండల సభ్యత్వ కన్వీనర్ అవిడపు సురేష్ కోకన్వీనర్లు ఆకుదారి శెంకర్, ఏల్పుల సతీష్, మండల ఉపాధ్యక్షులు కొమ్ము, దుషాంత్ యాదవ్, దుర్గం జెనార్దన్, శెక్తికేంద్రం కన్వీనర్ సిగ్గెం మల్లేష్, కొకన్వినర్ మంతెన సుధాకర్, దారవత్ రామ్ సాయి ,యువ మోర్చ అధ్యక్షులు సెగ్గం సందీప్, దుర్గం మహేష్, మహిళ మోర్చ అధ్యక్షురాలు మేడి విజయ మరియు తదితరులు పాల్గొన్నారు.

## ఆది దేవుడి ఆశీస్సులు అందరిపై ఉండాలి

### రాఘవేందర్ నాయక్ ఆధ్వర్యంలో అన్నదానం



**రాజాపూర్ నవభూమి ప్రతినిధి :** సృష్టి లయకారుడు, ఆదిపరాశక్తిల ముద్దుబిడ్డ ఆది దేవుడి ఆశీస్సులు ప్రజలు అందరిపై ఉండాలని రాజపూర్ మండలం సింగమ్మ గడ్డ తండా గ్రామ పంచాయతీ రాఘవేందర్ నాయక్ ఆకాంక్షించారు. రాఘవేందర్ నాయక్ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలను నిర్వహించి అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. నవరాత్రులు ఎంతో భక్తిశ్రద్ధలతో తాండవాసులు ప్రతియట గణపతి ప్రతిమను స్థాపించి ప్రత్యేక పూజలు చేయడం అభినందనీయమని అన్నారు. ప్రతి వ్యక్తికి భక్తి ఆధ్యాత్మిక చింతన ఎంతో అవసరమని అన్నారు.

# సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

- ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే రోగులను అతిథులుగా భావించాలి
- ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యులను,సిబ్బందిని ఆదేశించిన జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ



**కాటారం,సెప్టెంబర్ 18 నవభూమి ప్రతినిధి:** రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ వైద్యులను ఆదేశించారు. బుధవారం మహాముత్తారం లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ బుధవారం ఆకస్మిక తనిఖీ చేశారు. క్యాజువాలిటి,డ్రగ్ స్టోర్,వ్యాక్సిన్లు భద్ర పరచు గది, ఫ్రిజ్,రక్త పరీక్షలు నిర్వహించు గదిని,ఓపి రిజిస్టర్ లను పరిశీలించారు. డెంగ్యూ వ్యాధి నిర్ధారణ కిట్లు అందుబాటులో ఉంచాలని అన్నారు. ఎలాంటి వ్యాధుల తో బాధపడేవారు వైద్య సేవలకు వస్తున్నారని వైద్యులను అడిగి తెలుసుకున్నారు. ఇప్పటి వరకు ఎన్ని డెంగ్యూ కేసులు నమోదు అయ్యాయని వైద్యులను అడుగగా ఒకటి వచ్చినట్లు తెలిపారు. జనరల్ వార్డులో చికిత్స పొందుతున్న వ్యాధి గ్రస్థులతో మాట్లాడి సమస్యలు,వైద్య సేవలు గురించి అడిగి తెలుసు కున్నారు. వైరల్ జ్వరాలతో వైద్య సేవలకు వస్తున్న వారి గురించి వైద్యులను అడిగి తెలుసుకున్నారు. వైద్య సేవలకు ఆసుపత్రికి వచ్చే ప్రజలను మన అతిథులుగా భావించాలని సూచించారు. వైద్యులు,సిబ్బంది సమయ పాలన పాటిస్తూ మెరుగైన వైద్య సేవలు అందించాలని సూచించారు. డెంగ్యు,మలేరియా,చికెన్ గున్యా వంటి విష జ్వరాల బారిన పడిన రోగులను నిరంతరం పర్యవేక్షిస్తూ వైద్య సేవలు అందించాలని ఆదేశించారు. సీజనల్ వ్యాధులు పట్ల అప్రమత్తంగా ఉండాలని, వ్యాధులు ప్రబలిన ప్రాంతాలలో జ్వర సర్వే నిర్వహించాలని తెలిపారు. పాము,కుక్క కాటు తదితర వ్యాక్సిన్లు అందుబాటులో ఉంచుకోవాలని వైద్యులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి,వైద్యులు సుధీర్,ఆసుపత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## శ్రీశ్రీశ్రీ మాధవానంద సరస్వతి ఆశ్రమాన్ని సందర్శించినఅసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్

- శివరాత్రి పర్వదినం మరుసటి రోజు సెలవు దినంగా ప్రకటించాలి
- మర్యాదపూర్వకంగా కలిసిన జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్





**నర్సాపూర్-నవభూమి:** మెదక్ జిల్లా కొల్చారం మండలం రంగంపేట శ్రీశ్రీశ్రీ మాధవానంద సరస్వతి ఆశ్రమానికి శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ సందర్శించారు. జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ పుష్పగుచ్ఛం అందజేసి స్వాగతం పలికారు. స్వామి చాతుర్మసా దీక్ష సందర్భంగా ఆశ్రమంలో పౌర్ణమిపురస్కరించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించగా స్పీకర్ ప్రసాద్ ప్రత్యేక పూజల్లో పాల్గొనడానికి స్పీకర్ విచ్చేయగా అర్చకులు వేదమంత్రాలతో పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో భాగంగా మాధవానంద స్వామి స్పీకర్ ను శాలువాతో సన్మానించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. అనంతరం స్పీకర్ ప్రసాద్ కుమార్ మాట్లాడుతూ తెలంగాణ ప్రాంతంలో సనాతన ధర్మ పరిరక్షణ కోసం యజ్ఞ యాగాలు నిర్వహిస్తూ శిథిల ఆలయాలను పునరుద్ధరిస్తూ నిర్విరామంగా ధర్మ పరిరక్షణ కోసం మాధవానంద సరస్వతి స్వామి పనిచేస్తున్నట్లు తెలిపారు. స్వామిని దర్శించుకోవడం రెండోసారి అని గతంలో ఒకసారి తొగుట ఆశ్రమంలో స్వామిని దర్శించుకున్నట్లు తెలిపారు. శివరాత్రి పర్వదినం మరుసటి రోజు సెలవుగా ప్రకటించాలని స్వామి కోరగా ఇట్టి విషయాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చర్చిస్తానని అన్నారు బీఆర్ఎస్ పదేళ్ల పాలనలో రాష్ట్రం అప్పుల ఊబిలో కూరుకుపోయిన విషయం ప్రతి ఒక్కరికి తెలుసని, ఈ అప్పుల ఊబి నుంచి బయటపడి కాంగ్రెస్ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను గ్యారంటీలు అమలయ్యేలా ముఖ్యమంత్రికి, ప్రభుత్వానికి శక్తిని ఇవ్వాలని, రాష్ట్ర ప్రజలందరూ సుఖశాంతులతో ఉండాలని ప్రత్యేక పూజలు నిర్వహించినట్లు స్పీకర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో. అడిషనల్ కలెక్టర్ వెంకటేశ్వర్లు, నర్సాపూర్ ఆర్డీవో జగదీశ్వర్ రెడ్డి,ఈ మాజీ సర్పంచ్లు బండి సుజాత రమేష్,నాగరాజుపంతులు,విశ్రాంతప్రధానోపాధ్యాయులు ప్రభు లింగం, తహశీల్దార్ గౌస్ మియా, ఆర్ ఐ ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా హిందీ దివస్ వారోత్సవాలు



**చొప్పదండి,సెప్టెంబర్ 18 (నవభూమి):** హిందీ దివస్ వారోత్సవాల సందర్భంగా చాకుంట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థిని విద్యార్థులతో హిందీ భాష పై అవగాహన కలిగించడానికి వ్యాసరచన, వకృత్వ, క్విజ్, హిందీ ఉపన్యాస, డ్రాయింగ్, నృత్య, పోటీలను నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన హిడి పండిట్ రచయిత ఎండి.ఉమర్ అలీ మాట్లాడుతూ జాతీయ భాష హిందీ పై విద్యార్థులు పట్టు సాధించాలని అన్నారు.పోటీల్లో గెలుపొందిన విద్యార్థిని విద్యార్థులకు ప్రధానోపాధ్యాయులు కె. తిరుమల్ బహుమతులు అందించారు. హిందీ ఉపాధ్యాయురాలు అనిస్ ఫాతిమా, ఉపాధ్యాయులు ,విద్యార్థులు పాల్గొన్నారు.

## సాయుధ పోరాటానికి కమ్యూనిస్టులే సారధులు



**ఎరుపాలెం,నవభూమి, సెప్టెంబర్ 18 :**వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటానికి కమ్యూనిస్టులే సారథులు అని సిపిఎం పార్టీ మండల కార్యదర్శి దివ్వల వీరయ్య పేర్కొన్నారు.ఎర్రుపాలెం మండల పరిధిలోని వెంకటాపురం గ్రామంలో సిపిఎం పార్టీ రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపులో భాగంగా తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వార్షికోత్సవ ముగింపు సభను నిర్వహించారు. అమరవీరుల స్థూపం వద్ద శ్రద్ధాంజలి ఘటించారు.ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో వీరయ్య మాట్లాడుతూ ప్రత్యేక తెలంగాణ కోసం ప్రాణాలు సైతం లెక్కచేయకుండా వీరోచితంగా పోరాడి అసువులు బాసిన అమరవీరులను స్మరించుకుంటూ వారి ఆశయ సాధన కోసం ప్రతి కార్యకర్త శక్తి వంచన లేకుండా కృషి చేయాలని అన్నారు.తెలంగాణ రైతంగ సాయుధ పోరాటంలో నాలుగు వేల మంది కమ్యూనిస్టులు ప్రాణాలర్పించాలని తెలిపారు.దొరల గడీల నుంచి ప్రజలను విముక్తి చేసి భూస్వాముల చర నుంచి పది లక్షల ఎకరాల భూమిని పేదలకు పంచిన చరిత్ర కమ్యూనిస్టులుదని అన్నారు.సాయుధ పోరాట స్ఫూర్తితో ప్రజా ఉద్య మాలను నిర్మించాలని అమరవీరుల ఆశయ సాధన కొరకు యువత కృషి చేయాలని కార్యకర్తలకు పిలుపు నిచ్చారు.ఈ కార్యక్రమంలో గామాసు జోగయ్య,కూడెల్లి నాగేశ్వరరావు,గవరాజు రాములు,కోలా నాగేశ్వరరావు,ఎడ్లపల్లి కాళేశ్వరరావు,కోలా రాములు,బొగ్గుల సత్యంబాబు,భూసిపల్లి కృష్ణారెడ్డి,వేముల వెంకటేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

## గురుకుల ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కరించాలి

**ఏనుకూరు, నవభూమి, సెప్టెంబర్ 18 :** గురుకుల పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయ సమస్యను పరిష్కరించాలని కోరుతూ బుధవారం నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అద్దె భవనాలు, అరకొర సౌకర్యాలను పరిష్కరించాలని,ఆ శాస్త్రీయమైన పాఠశాల పని వేళలను సవరించాలని డిమాండ్ చేశారు.

## కొల్లాపూర్ ప్రభుత్వా హాస్పిటల్‌ను
# ఆకస్మిక తనిఖీ చేసిన మంత్రి జూపల్లి

- వైద్యుల పై ఆగ్రహం
- సమయ పాలన పాటించాలని ఆదేశం కొందరికి షో కాజ్ నోటీసులు జారీ చేసిన మంత్రి జూపల్లి







**వీపనగండ్ల సెప్టెంబర్ 19 నవభూమి-** కొల్లాపూర్ పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిని ఎక్సైజ్, పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు బుధవారం ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా సూపరిన్టెండెంట్, డాక్టర్లు డ్యూటీకి రాలేదని గుర్తించిన మంత్రి జూపల్లి, వారి గైర్హాజరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. షో కాజ్ నోటీసులు జారీ చేసి వారి నుంచి వివరణ తీసుకోవాలని జిల్లా వైద్యారోగ్య శాఖ అధికారిణి ( డీఎంహెచ్ ఒ) డాక్టర్ స్వరాజ్యలక్ష్మిని మంత్రి ఆదేశించారు. రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ప్రభుత్వం హాస్పిటల్ కు సౌకర్యాలు కల్పిస్తుంటే వైద్యులు, సిబ్బంది విధులను సక్రమంగా నిర్వహించకుండా నిర్లక్ష్యం వహించడం సమంజసమేనా అని ప్రశ్నించారు. సమయపాలన పాటించకపోతే చర్యలు తప్పవని హెచ్చరించారు.ఈ సందర్భంగా పలువురు పేషెంట్లతో మంత్రి జూపల్లి మాట్లాడి వైద్య సేవలపై ఆరా తీశారు. డాక్టర్లు, నర్సులు సరియైన సమయానికి రావటం లేదని, తమ పట్ల దురుసుగా ప్రవర్తిస్తున్నారని మంత్రికి వివరించారు. వైద్యులు, సిబ్బంది సమయ పాలన పాటిస్తూ, రోగులకు అందుబాటులో ఉండి సేవలు అందించాలని సూచించారు. ప్రజలకు మెరుగైన వైద్యం అందజేసే బాధ్యత మనపై ఉందని డాక్టర్లు, నర్సులతో అన్నారు.అనంతరం హాస్పిటల్ ప్రాంగణంలో పలు విభాగాలను పరిశీలించారు. హాస్పిటల్ వస్తున్న పేషెంట్లు వివిధ విభాగాలను తెలిగ్గా గుర్తించేలా సైన్‌బోర్డులు పెట్టాలని సూచించారు. హాస్పిటల్ పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచాలన్నారు. త్వరలో ఆసుపత్రి అభివృద్ధిపై కమిటీని ఏర్పాటు చేస్తామని తెలిపారు. ఆసుపత్రి అభివృద్ధికి నియోజకవర్గ అభివృద్ధి నిధుల నుంచి రూ. 25 లక్షలు కేటాయించనున్నట్లు మంత్రి వెల్లడించారు. ఈ కార్యక్రమంలో మాజీ ప్రజప్రతినిధులు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## 30న ఉస్మానియా యూనివర్సిటీలో పిడిఎస్‌యు
# 50 వసంతాల స్వర్ణోత్సవ సభ

**టేకులపల్లి సెప్టెంబర్ 18 నవభూమి ప్రతినిధి:** భారత విద్యార్థి ఉద్యమాలకు పి డి ఎస్ యు దిక్సూచిలా నిలిచిందని,50 ఏళ్లలో విద్యారంగ సమస్యలపై రాజీలేని పోరాటాలు నిర్వహిస్తూ, విద్యార్థుల హక్కుల కోసం, శాస్త్రీయ విద్య సాధన, సమసమాజ స్థాపనే ధ్యేయంగా పోరాడిందని పి.డి.ఎస్.యు. జిల్లా కార్యదర్శి కార్యదర్శి కాంపాటి పృథ్వీ తెలిపారు. బుధవారం టేకులపల్లి మండల కేంద్రంలో పి.డి.ఎస్.యు. 50 వసంతాల స్వర్ణోత్సవాల గోడ పత్రికలను ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఆవిష్కరించారు. పృథ్వీ మాట్లాడుతూ నక్సల్బరి, శ్రీకాకుళం, గోదావరిలోయ ప్రతిఘటన పోరాటాల ప్రేరణతో, కత్తుల వంతెనపై నెత్తుటి కవాతు చేసిన పి.డి. ఎస్.యు. 50 యేండ్ల ఉద్యమ ప్రస్థానంలో ఎందరో విద్యార్థి రత్నాలైన జార్జిరెడ్డి, జంపాల చంద్రశేఖర్ ప్రసాద్, శ్రీపాద శ్రీహరి, కోలాశంకర్, రంగవల్లి, చేరాలు, రమణయ్య, సాంబయ్యలు తమ వేడి నెత్తురును ధార పోశారని గుర్తు చేశారు. పి డి యస్ యూ ఆవిర్భావం నాటినుండి అధిక ధరలు, అధిక ఫీజులు, ఆశ్రిత పక్షపాతం, అవినీతి, కుల వివక్షత, మతోన్మాదానికి వ్యతిరేకంగా, మహిళలపై దాడులు, సంక్షేమ హాస్టల్స్ సమస్యలపై, పెండింగ్ స్కాలర్ షిప్, ఫీజు రియంబర్స్మెంట్, యూనివర్సిటీ విద్యార్థుల సమస్యలపై రాజీలేని పోరాటాలు చేపట్టిందని తెలిపారు. ఈ క్రమంలో 50 ఏళ్ల తర్వాత కూడా భవిష్యత్ తరాలకు మరింత ఉత్తేజాన్ని కలిగిస్తూ పి.డి. ఎస్.యు. పోరాటాలను కొనసాగిస్తుందని అన్నారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న విద్యార్థి వ్యతిరేక విధానాలను నిరసిస్తూ, సంఘటితంగా ఉద్యమించాలని విద్యార్థి లోకానికి పిలుపునిచ్చారు. 30న ఉస్మానియా యూనివర్సిటీలో జరిగే పి డి యస్ యూ 50 వసంతాల సభకు విద్యార్థులు తరలిరావాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పి డి యస్ యూ జిల్లా నాయకులు బి.సాయి, ఈసం ప్రణీత్, రాజ్, హరీష్, సంతోష్, సంధ్య, శ్రావణి, నిరోష తదితరులు పాల్గొన్నారు.

